వార్త

ఆగస్టు, 2025

# వినాయక

## వ్రతకల్పం

### ప్రత్యేక సంచిక





వినాయక చవితి శుభాకాంక్షలు
46 YEARS OF EXCELLENCE
SRAMAYEVA JAYATHE
నారాయణ విద్యాసంస్థలు
ప్రతి కల చేరుతుంది గమ్యస్థానం!
నిర్విఘ్నంగా, నిరంతరాయంగా... నారాయణతో!
మీ కలలే మా కలలు
నమోదు చేసుకోండి
నర్సరీ నుండి 9 & 11 వరకు
Integrated curriculum-best of multiple boards
SOFT SKILLS
360° personality training
nLearn
Online self-learning app
nSports
Age-appropriate sports curriculum
ధిsha
Mental well-being programme
nConnect
Tech-enabled performance tracking
23 STATES
250+ CITIES
900+ CAMPUSES
6 LAKH+ LEARNERS ANNUALLY
50,000+ EMPLOYEES
Toll Free: 1800 102 3344
www.narayanaschools.in

## 'సంఘీ' భావం



# పర్యావరణ గణేశ విగ్రహాలనే పూజిద్దాం

మనం చేసే పండుగలు, ఉత్సవాలు, కార్యక్రమాలు ప్రజాహితంగానూ, పర్యావరణ పరిరక్షణతో కూడుకున్నవి ఉండాలి. దేవుడి పేరుతో పర్యావరణాన్ని దెబ్బతీసే విధంగా ఉంటే ఆ పండుగ లక్ష్యం దెబ్బతింటుంది. ప్రధానంగా గణేష్ చతుర్థి విషయంలో కాలక్రమేణా కొత్త పోకడలు పుట్టుకువచ్చాయి. సామాజిక పండుగగా నిర్వహించే గణేష్ చతుర్థిలో ఎత్తైన విగ్రహాలు ఏర్పాటు చేయడం కొన్ని దశాబ్దాల క్రితం నుంచే ఉంది. కాలనీలు, గ్రామాల్లో ప్రజలు సమిష్టిగా ఈ పండుగను నిర్వహించుకోవడం పూర్వ కాలం నుంచీ వస్తోంది. ఇళ్లలో చిన్న చిన్న విగ్రహాలు పెట్టి పూజలు చేసినప్పటికీ కాలనీలు, గ్రామ కూడలిలలో పెట్టే విగ్రహాలు ఆరు నుంచి 60 అడుగుల వరకు ఉంటాయి. విగ్రహం ఎత్తు ఎంతగా ఉన్న మట్టితో తయారు చేసేవారు. అయితే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పిఒపి) వచ్చిన తరువాత దీనితో విగ్రహాలు తయారుచేయడం ప్రారంభించారు. అంతే కాకుండా విషతుల్యమైన రంగులు, ఇతర వస్తువులు కలిపి విగ్రహాలు తయారు అవుతున్నాయి. దీనితో పర్యావరణానికి ఈ పండుగ క్రమంగా దూరం కావడం ప్రారంభించింది. దీనితో పండుగ లక్ష్యం పక్కకు పోయింది.

ఈ విగ్రహాల తయారీ సమయంలో వెదజల్లే విషతుల్యాలతో వాతావరణ కాలుష్యం ఏర్పడుతోంది. విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయడం వల్ల నీరు కలుషితంగా మారుతోంది. గతంలో వర్షాకాలంలో ఒక విడత వర్షాలు పడిన తరువాత వచ్చే వినాయక చవితి పండుగ సందర్భంగా చెరువుల్లో పూడిక తీయడానికి అనుకూల వాతావరణం ఉండేది. గ్రామస్థులంతా చెరువు గర్భంలోకి దిగి మట్టిని తీసి విగ్రహాలు తయారు చేసేవారు. దీనితో చెరువులో నీటి నిల్వ సామర్థ్యం పెరిగేది. 9 రోజులు, 11 రోజులు పూజలు పూర్తి చేసిన తరువాత విగ్రహాలను తిరిగి అదే చెరువులో నిమజ్జనం చేసేవారు. ఈ సమయంలో వినాయకుడికి చేసిన పత్రి (ఆకులను) కూడా చెరువులో వేసేవారు. ఈ పత్రిలో అనేక ఔషధ విలువలు ఉంటాయి. ఇవి నీటిలో కరిగి ఆరోగ్యవంతంమైన నీటిని ప్రజలకు అందించే అవకాశం కలిగేది. మట్టి గణపతిని ప్రతిష్టిస్తే పర్యావరణానికి మేలు జరగడమే కాకుండా ప్రజలు అంటువ్యాధుల బారిన పడకుండా కాపాడుకునే అవకాశం కలుగుతుంది. మరోపక్క మట్టిని ఉపయోగిస్తే ఆయా చెరువుల నీటి సామర్థ్యం కూడా పెరుగుతుంది. మట్టి కుండలు చేసే జీవించే కుమ్మరి కార్మికులకు ఉపాధి కల్పించినట్లు అవుతుంది. మార్కెట్‌లో ఇప్పుడు వినాయకుని ప్రతిమలు తయారు చేసుకోవడానికి అవసరమైన అచ్చులు కూడా అందుబాటులో ఉన్నాయి. వాటి సహాయంతో మనం ఇంట్లోనే బంకమట్టి తెచ్చుకుని వినాయకుని తయారు చేసుకొని, కృత్రిమ రంగులు కాకుండా సహజ రంగులు వాడి వినాయకుని తయారు చేసుకోవచ్చు. సహజమైన రంగులు మనకు కూరగాయలు, పువ్వుల నుంచి వస్తాయి. మట్టి, సహజ ఫైబర్లు, కాగితం వంటి జీవ అధోకరణ పదార్థాలతో తయారు చేయబడతాయి, ఇవి నీటిలో కరిగిపోతాయి. పర్యావరణానికి హాని కలిగించవు.

పర్యావరణ పరిరక్షణ పర్యావరణ అనుకూల విగ్రహాలు పర్యావరణానికి హాని కలిగించే పదార్థాలతో తయారు చేయబడవు, కాబట్టి అవి పర్యావరణాన్ని రక్షించడంలో సహాయపడతాయి. కొన్ని సంస్థలు మట్టి వినాయక విగ్రహంలో విత్తనాలు ఉంచి తయారు చేస్తున్నారు. వీటిని నీటిని నిమజ్జనం చేసిన తరువాత ఆ విత్తనాల నుంచి మొలకెత్తిన మొక్కలు, చెట్టు, వృక్షాలు పర్యావరణాన్ని మరింత కాపాడే అవకాశం కలుగుతుంది. గణపతిని ఇంట్లోనే తయారు చేసుకోవడానికి సృజనాత్మకతతో ఆలోచిస్తే ఎన్నో ఉపాయాలున్నాయి. ఇలా తయారు చేసుకున్న వినాయకుని నిమజ్జనం చేయడం వల్ల చెరువులు, నదులు కలుషితం కావు. పర్యావరణానికి ఎంతో మేలు చేసినట్టవుతుంది.

భగవంతుని పూజలో భక్తి ప్రధానం. భక్తి లేకుండా బంగారు విగ్రహాన్ని పూజించినా ఫలితం ఉండదు. త్రికరణ శుద్ధితో, భక్తి శ్రద్ధలతో చిన్న వినాయకుని పూజించినా ఫలితం ఉంటుంది. అంతగానీ ఆర్భాటాలకు, గొప్పలకు పోయి పెద్ద పెద్ద విగ్రహాలను పెట్టి తరువాత వాటిని నిమజ్జనం చేసేటప్పుడు ఎన్నో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. పీఓపీతో పెద్ద విగ్రహాల తయారీలో వాడే వస్తువులు నీటిలో కరిగిపోవు. నీటి కాలుష్యానికి కారణమయ్యే అనేక రకాల కృతిమ రంగులు, కెమికల్స్ వీటిలో ఉంటాయి.

వినాయక చవితిని సింపుల్‌గా చేసుకోవడం వల్ల నష్టమేమీ లేదు. ఎంత భక్తిగా దేవుని పూజిస్తున్నామో ముఖ్యంగానీ, ఎంత ఆడంబరంగా చేస్తున్నామన్నది ముఖ్యం కాదు. మన చుట్టూ ఉండే ప్రకృతే దైవ స్వరూపం. కనిపించే ప్రకృతిని నాశనం చేస్తూ కనబడని దేవుని పూజిస్తే ఎలాంటి ప్రయోజనం లేదు. ప్రకృతిని దైవంగా భావిస్తూ మట్టి గణపతి పూజిద్దాం.

– డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ

# విషయ సూచిక


| | |
|---|---|
| శ్రీ వినాయక వ్రతకల్పం.. | 5 |
| వరసిద్ధి వినాయక పూజా ప్రారంభం.. | 8 |
| ఏకవింశతి పత్ర పూజ.. | 10 |
| శ్రీ గణపతి అష్టోత్తర శతనామావళి.. | 11 |
| శ్రీ గణేశ ప్రార్థన.. | 14 |
| వినాయకుని దండకము.. | 15 |
| విఘ్నేశ్వరుని కథా ప్రారంభము.. | 16 |
| వినాయకోత్పత్తి.. | 17 |
| విఘ్నేశాధిపత్యము.. | 18 |
| ఋషిపత్నులకు నీలాపనిందలు.. | 19 |
| విఘ్నేశ్వరుని కళ్యాణం.. | 21 |
| గణేశ పూజలో గరిక ప్రాముఖ్యత.. | 22 |
| 21 రకాల పత్రాలు–ఔషధ గుణాలు.. | 23 |
| విశేష రూపుడు వినాయకుడు.. | 24 |
| కోరికలు తీర్చే వినాయకులు.. | 26 |
| వినాయకుడికి ఇష్టమైన కుడుములు.. | 28 |



# శ్రీ వినాయక వ్రతకల్పం

పసుపు, కుంకుమ, వినాయక ప్రతిమ, అగరువత్తులు, హారతి కర్పూరం, అక్షతలు, బియ్యం, దీపంకుందులు, వత్తులు, అగ్గిపెట్టె, ఆవునేయి లేదా నువ్వుల నూనె, పంచామృతం(ఆవుపాలు, పెరుగు, నేయి,

## శ్రీ విఘ్నేశ్వర పూజా ద్రవ్యములు

తేనె, పంచదార), తమలపాకులు, పోకచెక్కలు, పువ్వులు, పండ్లు, వస్త్రం, యజ్ఞోపవీతం, గంధం, పంచపాత్ర, ఉద్ధరిణి(చెంచా), పళ్ళెం, గరిక, కొబ్బరికాయలు, నైవేద్య పదార్థములు, పత్రి, పాలవెల్లి.

## నైవేద్యం

ఉండ్రాళ్లు-21, వడపప్పు, పానకం, అటుకులు, కొబ్బరి, ఆహార పదార్థాలు.

మట్టితో చేసిన గణపతి విగ్రహాన్ని పూజించడం వలన కరువు కాటకాలు రాకుండా పంటలు సమృద్ధిగా పండుతాయని ప్రతీతి. వ్యవసాయ అభివృద్ధి కలుగుతుంది.

బంగారు గణపతి ప్రతిమ ఐశ్వర్యాభివృద్ధిని, వెండి ప్రతిమ ఆయురారోగ్యాన్నీ, రాగి ప్రతిమ సంకల్ప సిద్ధిని, శిలాప్రతిమ మోక్ష, జ్ఞానాలను అనుగ్రహిస్తాయని పురాణాలు చెబుతున్నాయి.

### గణేశుని పూజ

(ముందుగా పీట మీద ముగ్గు వేసి బియ్యం పోసి, దాని మీద వినాయకుడి బొమ్మను ఉంచాలి. పైన పాలవెల్లి కట్టాలి. పసుపుతో వినాయకుణ్ణి చేయాలి. పూజ చేసేవాళ్ల బొట్టు పెట్టుకుని, దీపారాధన చేసి వినాయకునికి నమస్కరించి పూజ ప్రారంభించాలి.

ముందుగా పసుపుతో చేసిన వినాయకుణ్ణి పూజించాలి.

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః

**దీపారాధన**: ఈ క్రింది శ్లోకాన్ని చదువుతూ దీపాన్ని వెలిగించి, దీపం కుంది వద్ద అక్షతలు ఉంచి నమస్కరించాలి.

శ్లో॥ భోదీపదేవి రూపస్త్వం, కర్మసాక్షి
హ్యావిఘ్నకృత్ ।
యావత్పూజాం కరిష్యామి
తావత్వం సిద్ధిదో భవ ॥
దీపారాధన ముహూర్తస్తు
సుముహూర్తోస్తు ॥

**పరిశుద్ధి:** (పంచపాత్రలోని నీటిని ఉద్ధరిణి(చెంచా)తో తీసుకుని కుడి చేతి బొటనవేలు, మధ్య, ఉంగరపు వేళ్ళతో నీటిని ఈ క్రింది మంత్రం చెబుతూ తలపై చల్లుకోవాలి)

అపవిత్రః పవిత్రో వా సర్వావస్థాంగతోపి వా ।
యస్మరేత్ పుండరీకాక్షం సబాహ్యాంతరశ్శుచిః ॥
పుండరీకాక్ష, పుండరీకాక్ష, పుండరీకాక్షాయ నమః
శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

### శ్రీ గణేశాయ నమః

శ్లో॥ శుక్లాం బరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం ।
ప్రసన్న వదనం ధ్యాయేత్సర్వ విఘ్నోపశాన్తయే ॥
అగజానన పద్మార్కం గజానన మహర్నిశం ।
అనేక దన్తం భక్తానాం యేక దన్త ముపాస్మహే ॥

### *శ్రీ గణేశ షోడశ నామ ప్రతిపాదక శ్లోకాః*

శ్లో॥ సుముఖశ్చైకదన్తశ్చ కపిలో గజకర్ణకః
లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః
ధూమకేతుర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః
వక్రతుండః శూర్పకర్ణో హేరమ్బస్కన్దపూర్వజః
షోడశైతాని నామాని యః పఠేత్ శృణుయాదపిః
విద్యారమ్భే వివాహే చ ప్రవేశే నిర్గమే తథా,
సంగ్రామే సర్వ కార్యేషు విఘ్నస్తస్య నజాయతే ॥



విద్యార్థులు తమ పాఠ్యపుస్తకాలు, పెన్ను, పెన్సిల్; వ్యాపారులైతే వారి వ్యాపార లెక్కల పుస్తకాలు, ఏ వ్యాపారం చేస్తుంటే ఆ వస్తువులు.. వీటికి గంధం, బొట్టు పెట్టి దేవుడి దగ్గర ఉంచాలి. పూజానంతరం అక్షతలు వాటిపై వేసి నమస్కరించాలి.

ఓం కేశవాయ స్వాహా
ఓం నారాయణాయ స్వాహా,
ఓం మాధవాయ స్వాహా
**(అని 3 సార్లు తీర్థం పుచ్చుకోవాలి)**
ఓం గోవిందాయ నమః
ఓం విష్ణవే నమః
ఓం మధుసూదనాయ నమః
ఓం త్రివిక్రమాయ నమః
ఓం వామనాయ నమః
ఓం శ్రీధరాయ నమః
ఓం హృషీకేశాయ నమః
ఓం పద్మనాభాయ నమః
ఓం దామోదరాయ నమః
ఓం సంకర్షణాయ నమః
ఓం వాసుదేవాయ నమః
ఓం ప్రద్యుమ్నాయ నమః
ఓం అనిరుద్ధాయ నమః
ఓం పురుషోత్తమాయ
నమః
ఓం అధోక్షజాయ నమః
ఓం నారసింహాయ నమః
ఓం అచ్యుతాయ నమః
ఓం జనార్దనాయ నమః
ఓం ఉపేంద్రాయ నమః
ఓం హరయే నమః
ఓం శ్రీకృష్ణాయ నమః
**(అని కేశవ నామాలు చెప్పుకోవాలి)**



**శ్లో॥ ఉత్తిష్ఠంతు భూత పిశాచాః । ఏతే భూమి భారకాః ।**
**ఏతేషామవిరోధేన । బ్రహ్మకర్మ సమారభే ।**
**ఓం భూః ఓం భువః ఓగ్ సువః ఓం మహః ఓం జనః**

**ఓం తపః ఓగ్ం సత్యం ఓం తత్స వితుర్వరేణ్యం**
**భర్గోదేవస్య**

**ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ॥**
**ఓ మాపో జ్యోతి రసోమృతం బ్రహ్మ భూర్భువస్సు రోమ్ ॥**

## సంకల్పము

మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ముద్దిశ్య శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం శుభే శోభనే ముహూర్తే శ్రీ మహావిష్ణో రాజ్ఞయా ప్రవర్తమానస్య అద్య బ్రహ్మణః ద్వితీయ పరార్థే శ్వేత వరాహకల్పే వైవస్వత మన్వంతరే కలియుగే ప్రథమ పాదే జంబూద్వీపే భరత వర్షే భరత ఖండే మేరోః దక్షిణ దిగ్భాగే శ్రీశైలస్య ఈశాన్య ప్రదేశే కృష్ణా గోదావర్యోః మధ్య దేశే స్వగృహే (సొంత ఇల్లు కానివారు వాస గృహే అని చెప్పుకోవాలి) సమస్త దేవతా బ్రాహ్మణ హరిహర సన్నిధౌ అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన శ్రీ **విశ్వావసు నామ** సంవత్సరే దక్షిణాయనే వర్ష ఋతౌ భాద్రపద మాసే శుక్ల పక్షే చవి తిథౌ **బుధ** వాసరే శుభ నక్షత్రే శుభ యోగే శుభకరణ ఏవంగుణ విశేషణ విశిష్ఠాయాం శుభతిథౌ,

శ్రీమాన్ గోత్రంః.............................. (గోత్రం చెప్పుకోవాలి) నామధేయః....................................(యజమాని తన పేరు చెప్పుకోవాలి) శ్రీమతః గోత్రస్య..................................నామ ధేయస్య, ధర్మపత్నీ సమేతస్య మమ సకుటుంబస్య క్షేమ స్థైర్య విజయ అభయ ఆయురారోగ్య ఐశ్వర్యాభి వృద్ధ్యర్థం, ధర్మార్థ కామమోక్ష చతుర్విధ ఫలపురుషార్థ సిద్ధ్యర్థం, సకల ధన, కనక, విద్యా ప్రాప్త్యర్థం, వస్తు, వాహన సమృద్ధ్యర్థం సర్వాభీష్ట ఫల సిద్ధ్యర్థం, పుత్ర పౌత్రాభి వృద్ధ్యర్థం, శ్రీ గణపతి దేవతా ముద్దిశ్య శ్రీ గణపతి దేవతా ప్రీత్యర్థం కల్పోక్త ప్రకారేణ యావచ్ఛక్తి ధ్యానా వాహనాది షోడశోపచార పూజాం కరిష్యే ॥

(కుడిచేతి ఉంగరపు వేలిని నీటిలో ముంచవలెను)
తదంగ కలశ పూజాం కరిష్యేః
(మరలా కుడిచేతి ఉంగరపు వేలిని నీటిలో ముంచవలెను)

(కలశాన్ని గంధం, పుష్పములు, అక్షతలతో పూజించి కలశముపై కుడి చేతిని ఉంచి, క్రింది శ్లోకము చెప్పుకొనవలెను)

శ్లో॥ కలశస్య ముఖే విష్ణుః కంఠేరుద్ర సమాశ్రితః
మూలేతత్ర స్థితో బ్రహ్మా మధ్యే మాతృగణా స్మృతాః
కుక్షౌతు సాగరాః సర్వేసప్త ద్వీపా వసుంధరా ।
ఋగ్వేదోథయజుర్వేదస్సా మవేదో హ్యథర్వణః
అంగైశ్చసహితాస్స ర్వే కలశాంబు సమాశ్రితః

గంగే చ యమునే చైవ గోదావరి సరస్వతి ।
నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు ॥

అయాంతు శ్రీ గణపతి పూజార్థం
దురితక్షయ కారకాః కలశోదకేన
దేవమాత్మానాం పూజా ద్రవ్యాణి చ సంప్రోక్ష్యః
(కలశమునందలి నీటిని శిరస్సుపై చల్లుకొని పూజా ద్రవ్యములపై చల్లవలెను)
గణానాంత్వా గణపతిగ్ం హవామహే కవిం కవీనా
ముపమశ్రవస్తవం జ్యేష్ఠరాజం బ్రహ్మణా బ్రహ్మణాస్పత
అనసృణ్వనూతిభిస్సీ దసాదనం



**(పసుపుతో గణపతిని చేసి తమలపాకులపై ఉంచి కుంకుమతో బొట్టు పెట్టవలెను. పసుపు విఘ్నేశ్వరుని క్రింది విధంగా పూజించాలి)**

శ్రీ మహాగణాధిపతయే నమః ధ్యాయామి ధ్యానం సమర్పయామి.
(నమస్కరించవలెను)
ఆవాహయామి ఆవాహనం సమర్పయామి
(నీటిని చల్లవలెను)
పాదయోః పాద్యం సమర్పయామి
(మరల నీటిని చల్లవలెను)
స్నానానంతర ఆచమనీయం సమర్పయామి
(నీటిని చల్లవలెను)
వస్త్రం సమర్పయామి
(దూదితో చేసిన వస్త్రం లేదా పుష్పం ఉంచాలి)
గంధాన్ ధారయామి
(గంధమును చల్లవలెను)
గంధస్యోపరి అలంకరణార్థం అక్షతాన్ సమర్పయామి
(అక్షతలు చల్లవలెను)

**పుష్పై పూజయామి**

(ఈ క్రింది నామాలు చదువుతూ పుష్పములతో పూజ చేయవలెను)

ఓం సుముఖాయ నమః
ఓం ఏకదంతాయ నమః
ఓం కపిలాయ నమః
ఓం గజకర్ణకాయ నమః
ఓం లంబోదరాయనమః
ఓం వికటాయ నమః
ఓం విఘ్నరాజాయ నమః
ఓం గణాధిపాయనమః
ఓం ధూమకేతవేనమః
ఓం గణాధ్యక్షాయ నమః
ఓం ఫాలచంద్రాయ నమః
ఓం గజాననాయ నమః



ఓం విక్రతుండాయ నమః
ఓం శూర్పకర్ణాయ నమః
ఓం హేరంబాయ నమః
ఓం స్కంధ పూర్వజాయ నమః
ఓం మహాగణాధిపతయే నమః
నానా విధ పరిమళ పత్రపుష్పాణి సమర్పయామి.
(పుష్పాలతోను, పత్రితోనూ పూజించవలెను)
ధూపం ఆఘ్రాపయామి
(అగరువత్తిని వెలిగించవలెను)
దీపం దర్శయామి
(దీపమును చూపవలెను)
నైవేద్యం సమర్పయామి
(బెల్లంముక్కను నైవేద్యం పెట్టాలి)
ఓం భూర్భువస్సువః తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహిః ధియోయోనః ప్రచోదయాత్ ॥
సత్యం త్వరేన పరిషించామి అమృతమస్తు అమృతోపస్తరమసి
(అని చెప్పి నైవేద్యముపై చుట్టూ నీటిని తిప్పి నైవేద్యముపై నీటిని చిలకరించి ఎడమ చేతితో కుడి చేతిని పట్టుకొని, కుడి చేతితో నైవేద్యాన్ని గణాధిపతికి చూపిస్తూ ఈ క్రింది మంత్రాలు చెప్పుకోవలెను.
ఓం ప్రాణాయ స్వాహా,
ఓం అపానాయ స్వాహా,
ఓం వ్యానాయ స్వాహా,
ఓం ఉదానాయ స్వాహా,
ఓం సమానాయ స్వాహా,
ఓం బ్రహ్మణే స్వాహా,
శ్రీ మహాగణాధిపతయే నమః
యథాభాగం గుడం నివేదయామి
(బెల్లంముక్కను నివేదించాలి)
మధ్యే మధ్యే పానీయం సమర్పయామి
(నీటిని చల్లవలెను)
తాంబూలం సమర్పయామి
(తాంబూలం ఉంచవలెను)
ఆచమీయం సమర్పయామి(నీటిని చల్లవలెను)
ఆనంద కర్పూర నీరాజనం దర్శయామి
(కర్పూరమును వెలిగించాలి)

**శ్లో॥ వక్రతుండ మహాకాయ కోటిసూర్య సమప్రభ ।**
**అవిఘ్నంకురుమే దేవ సర్వ కార్యేషు సర్వదా ॥**
**శ్రీ మహాగణాధిపతయే నమః**

**ఆత్మప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి.**
**గణాధిపతిః సుప్రీతః సుప్రసన్నో వదరో భవతు.**
**మమ ఇష్ట కామ్యానర్థ ఫలసిద్ధ్యర్థం గణాధిపతి ప్రసాదం శిరసా గృహ్ణామి**

(గణపతికి పూజ చేసిన అక్షతలను తీసుకొని శిరస్సున ఉంచుకొనవలెను)
శ్రీ మహాగణాధిపతిం యథాస్థానం ప్రవేశయామి
(పసుపు గణపతిని తూర్పుకు జరిపి మరల యథాస్థానంలో పెట్టాలి)

# వరసిద్ధి వినాయక పూజా ప్రారంభం

**కేశవ నామాలు చెప్పుకుని (పువ్వులు, అక్షతలు చేతిలో తీసుకొని గణపతి పాదాలను వాటితో పట్టుకుని ఈ క్రింది మంత్రాన్ని చదవాలి)**

ప్రాణ ప్రతిష్టః ఓమ్ అసునీతే పునరస్మాను చక్షుఃపునః ప్రాణ మిహనో దేహి భోగమ్ । జ్యోక్పశ్యేమ సూర్యముచ్చరంత మనుమతే మృడయానస్వస్తి । అమృతం వై ప్రాణాః । ప్రాణానేవ యథాస్థాన ముపహ్వయతే ॥ స్వామిన్ సర్వజగన్నాథ యావ త్పూజావసానకమ్ । తావత్త్వం ప్రతిభావేన ప్రతిమేస్మిన్ సన్నిధిం కురు ॥ సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీ పుత్రం పరివార సమేతం. శ్రీ సిద్ధివినాయక స్వామిన్ ఆవాహితో భవ, స్థాపితో భవ, సుముఖోభవ, సుప్రసన్నో భవ, వరదో భవ, స్థిరాసనం కురు, ప్రసీదః ప్రసీదః ప్రసీద॥

**ధ్యానమ్**

(పువ్వులు, అక్షతలు చేతితో పట్టుకుని గణపతికి నమస్కరిస్తూ ఈ క్రింది ప్రార్థన చేసిన తరువాత ఆయన పాదాల వద్ద ఉంచాలి)

ఓం భవసంచిత పాపౌఘు విధ్వంసన విచక్షణం ।
విఘ్నాంధకారధాస్వంతం విఘ్నరాజ మహం భజే ॥

ఏకదంతం శూర్పకర్ణం గజవక్త్రం చతుర్భుజం ।
పాశాంకుశధరం దేవం ధ్యాయేత్సిద్ధి వినాయకమ్ ॥

ఉత్తమం గణనాథస్య వ్రతం సంపత్కరం శుభం ॥
భక్తాభీష్టప్రదం తస్మాత్ ధ్యాయేత్తం విఘ్ననాయకమ్ ॥
ధ్యాయేద్గజాననం దేవం తప్తకాంచన సన్నిభం, చతుర్భుజం మహాకాయం సర్వాభరణ భూషితం ॥
శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధివినాయక స్వామినే నమః

**ఆవాహనమ్:**

(పువ్వులు అక్షతలు చేతితో పట్టుకొని గణపతికి నమస్కరిస్తూ ఈక్రింది శ్లోకాన్ని చదవిన తరువాత ఆయన పాదాలవద్ద ఉంచాలి)

అత్రాగచ్ఛ జగద్వంద్య సురరాజార్చితేశ్వర ।
అనాథనాథ సర్వజ్ఞ గౌరీగర్భ సముద్భవ ॥

శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః ఆవాహయామి ॥

**ఆసనమ్:**

(పువ్వులు అక్షతలు చేతితో పట్టుకుని గణవతికి నమస్కరిస్తూ ఈ క్రింది శ్లోకాన్ని చదివిన తర్వాత ఆయన పాదాల వద్ద ఉండాలి)

**మౌక్తికై :**

పుష్పరాగైశ్చ నానారత్నైర్విరాజితం ।
రత్నసింహాసనం చారు ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్ ॥

శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామియే నమః నవరత్న ఖచిత సింహాసనార్థ పుష్పాక్షతాన్ సమర్పయామి ॥

**పాద్యమ్:**

(పుష్పంతో కలశంలోని నీటిని గణపతి పాదాలపై కొద్దికొద్దిగా చల్లాలి)

గజవక్త్ర నమస్తేస్తు సర్వాభీష్ట ప్రదాయక ।
భక్త్యాపాద్యం మయాదత్తం గృహాణ ద్విరదానవ ॥

శ్రీ సిద్ధి బుద్ధి సమేత వినాయక స్వామినే నమః తమ పాదయోః పాద్యం సమర్పయామి ॥

**ఆర్ఘ్యమ్:**

(పుష్పంతో కలశంలోని నీటిని గణపతి పాదాలపై కొద్దికొద్దిగా చల్లాలి)

గౌరీపుత్ర నమస్తేస్తు శంకర ప్రియనందన ।
గృహాణార్ఘ్యం మయాదత్తం గంధపుష్పాక్షతైర్యుతం ।

శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః హస్తయో ఆర్ఘ్యమ్ సమర్పయామి

**ఆచమనీయమ్:**

(పుష్పంతో కలశంలోని నీటిని గణపతి పాదాలపై కొద్దికొద్దిగా చల్లాలి)

అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణ వరపూజితః గృహాణాచమనం దేవః తుభ్యం దత్తం మయా ప్రభో ॥

శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః ముఖే ఆచమనీయం సమర్పయామి ॥

**మధుపర్కం:**

(గణపతికి మధుపర్కం సమర్పించాలి)

దధిక్షీ ర సమాయుక్తం మధ్వాజ్యేన సమన్వితం
మధుపర్కం గృహాణేదం గజవక్ర నమోస్తుతే ॥
శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః మధుపర్కం సమర్పయామి.

**పంచామృత స్నానమ్ :**

(పంచామృతాలతో ఈ క్రింద చెప్పిన వరుసలో గణపతికి అభిషేకం చేయాలి)

**పాలు:**

ఓం ఆప్యాయస్వ సమేతుతే విశ్వత స్యామవృషిణయం ।
భవా వాజన్య సంగథే ॥
శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః క్షీరేణ స్నపయామి ॥

**పెరుగు:**
ఓం దధిక్రావుణ్ణో ఆకారిషం జిష్ణోరశ్వస్య వాజినః సురభినో ముఖాకరత్, ప్రణ అయూగ్ంషి తారిషత్ ॥
శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః
దధ్నా స్నపయామి ॥
**నేయి:**
ఓం శుక్రమసి జ్యోతిరసి తేజోసి దేవోవస్సవితోత్పునా
త్వచ్ఛిద్రేణ పవిత్రేణ వసో స్సూర్యన్యరశ్మిభిః ॥
శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః
ఆజ్యేన స్నపయామి
**తేనె:**
ఓం మధువాతా ఋతాయతే । మధుక్షరంతి సింధవః
మాధ్వీర్నస్సంత్వోషధీ! మధునక్తముతోషసి
మధుమత్పార్థినగ్ం రజః ॥
మధుద్యైరస్తునః పితా । మధుమాన్నో వనస్పతిర్మధుమాగ్ం
ఆస్తుసూర్యః మాధ్వీర్గావో భవంతునః ॥
శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః
మధునా స్నపయామి ॥
**పంచదార:**
ఓం స్వాదుఃపవస్వ దివ్యాజన్మనే । స్వాదు రింద్రాయ
సుహవీతు నామ్నే స్వాదుర్మిత్రాయ వరుణాయ వాయవే ॥
బృహస్పతయే మధుమాగ్ం ఆదాభ్యః
శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః ॥
శర్కరేణ స్నపయామి ॥
(మిగిలిన పంచామృతాలన్నింటినీ ఈ క్రింది శ్లోకం చెబుతూ అభిషేకం చేయాలి)
స్నానం పంచామృతైర్దేవ గృహాణ గణనాయక ।
అనాథనాథ। సర్వజ్ఞ గీర్వాణ గణపూజిత॥
శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః ॥
పంచామృత స్నానం సమర్పయామి॥
**ఫలోదకమ్:**
(కొబ్బరినీటితో అభిషేకం చేయాలి)
యాః ఫలినీర్యా ఫలాపుష్పాయాశ్చ పుష్పిణీః ।
బృహస్పతి ప్రసూతాస్తానో ముంచస్త్వగ్ంహసః ॥
శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః
ఫలోదకేన స్నపయామి ॥
**శుద్ధోదకమ్:**
(ఈ క్రింది శ్లోకంతో కలశంలోని నీటితో అభిషేకం చేయాలి. ఇక్కడ గణపతి ఉపనిషత్తు, పురుషసూక్త, నమక చమకాదులతో యథాశక్తి అభిషేకం చేయవచ్చు)
గంగాది సర్వ తీర్థేభ్య అహృతైర మలైర్జలైః స్నానం
కురుష్వ భగవాన్ ఉమాపుత్ర నమోస్తుతే ।
శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః ॥
శుద్ధోదక స్నానం సమర్పయామి ॥
స్నానానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి ॥
అంటూ కలశంలోని పుష్పంతో నీటిని పళ్ళెంలో విడవాలి. తరువాత ప్రతిమను శుభ్రంగా బట్టతో తుడిచి గంధం, కుంకుమలతో అలంకరించి యథా స్థానంలో ఉంచాలి.
**వస్త్రమ్:**
(నూతన వస్త్రములనుగాని, పత్తితో చేసిన వస్త్ర ద్వయాన్నిగాని ఈ క్రింది శ్లోకం చదివాక గణపతి పాదాలవద్ద ఉంచాలి)
రక్తవస్త్రద్వయంచారు దేవయోగ్యం చ మంగళం ।
శుభప్రదం గృహాణత్వం లంబోదర హరాత్మజ ॥
శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః ॥
వస్త్రయుగ్మం సమర్పయామి ॥
**యజ్ఞోపవీతమ్:**
(పత్తితో చేసిన యజ్ఞోపవీతాన్నిగాని, పుష్పాక్షతలనుగాని దేవుని వద్ద ఉంచాలి)
రాజతం బ్రహ్మ సూత్రం చ కాంచనంచోత్తరీయకం ।
గృహాణ దేవ సర్వజ్ఞ భక్తానామిష్టదాయక ॥
శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః ॥
యజ్ఞోపవీతం సమర్పయామి ॥
**గంధమ్:**
(ఒక పుష్పాన్ని చందనంలో ముంచి గణపతి పాదాల వద్ద ఉంచాలి)
చందనాగరుకర్పూర కస్తూరీ కుంకుమాన్వితం ।
విలేపనం సురశ్రేష్ఠ । ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్ ॥
శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః ॥
గంధాన్ ధారయామి ॥
**అక్షతలు:**
(అక్షతలు దేవుని పాదాల వద్ద ఉంచాలి)
అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ శాలీయాన్ తండులాన్ శుభాన్ ।
గృహాణ పరమానంద శంభుపుత్ర నమోస్తుతే ॥
శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః ॥
అలంకరణార్థం అక్షతాన్ సమర్పయామి ॥
**పుష్పమ్:**
(సుగంధ పుష్పాలను దేవుని పాదాల వద్ద ఒక్కొక్క నామానికి ఒక్కొక్క పుష్పం చొప్పున అథాంగ పూజ, అష్టోత్తరాలను చెబుతూ అలంకరణ చేయాలి. పుష్పాలు సరిపోని పక్షంలో అక్షతలతోగానీ, పత్రితోగానీ పూజించాలి. ఏకవింశతి పత్రిపూజ సమయంలో పత్రితోనే పూజించాలి. దూర్వాయుగ్మ పూజా సందర్భంలో దూర్వాలతో పూజించాలి. లేని పక్షంలో అక్షతలతో పూజించాలి)
సుగన్ధాని చ పుష్పాణి జాజీకుందముఖాని చ
ఏకవింశతి పత్రాణి సంగృహాణ నమోస్తుతే ॥
శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః
పుష్పైః పూజయామి ॥

## అథాంగ పూజ

గణేశాయ నమః పాదౌ పూజయామి ।
ఏక దంతాయ నమః గుల్ఫౌ పూజయామి ।
విఘ్నరాజాయ నమః జానునీ పూజయామి ।
కామారిసూనవే నమః జంఘే పూజమామి ।
ఆఖువాహనాయ నమః ఊరూ పూజయామి ।
హేరంబాయ నమః కటిం పూజయామి ।
లంబోదరాయ నమః ఉదరం పూజయామి ।
గణనాథాయ నమః హృదయం పూజయామి ।
స్థూలకంఠాయ నమః కంఠం పూజయామి ।
పాశహస్తాయ నమః హస్తౌ పూజయామి ।

సుముఖాయ నమః
మాచీ పత్రం పూజయామి ।
గణాధిపాయ నమః
బృహతీ పత్రం పూజయామి ।
ఉమా పుత్రాయ నమః
బిల్వ పత్రం పూజయామి ।
గజాననాయ నమః
దూర్వాయుగ్మం పూజయామి ।
హరసూనవే నమః
దత్తూర పత్రం పూజయామి ।
లంబోదరాయ నమః
బదరీ పత్రం పూజయామి।
గుహాగ్రజాయ నమః
అపామార్గ పత్రం పూజయామి ।
గజకర్ణకాయ నమః
తులసీ పత్రం పూజయామి ।



# ఏకవింశతి పత్ర పూజ

ఏక దంతాయ నమః
చూత పత్రం పూజయామి ।
వికటాయనమః
కరవీర పత్రం పూజయామి ।
భిన్న దంతాయ నమః
విష్ణుక్రాంత పత్రం పూజయామి ।
వటవే నమః
దాడిమీ పత్రం పూజయామి ।
సర్వేశ్వరాయ నమః
దేవదారు పత్రం పూజయామి ।



ఫాలచంద్రాయ నమః
మరువక పత్రం పూజయామి ।
హేరంబాయ నమః
సింధువార పత్రం పూజయామి ।

శూర్పకర్ణాయ నమః
జాజీ పత్రం పూజయామి ।
సురాగ్రజాయ నమః
గండకీ పత్రం పూజయామి ।
ఇభవక్త్రాయ నమః
శమీ పత్రం పూజయామి ।
వినాయకాయ నమః
అశ్వత్థ పత్రం పూజయామి ।
సుర సేవితాయ నమః
అర్జున పత్రం పూజయామి ।
కపిలాయ నమః
అర్క పత్రం పూజయామి ।
శ్రీ గణేశ్వరాయ నమః
ఏకవింశతి పత్రై పూజయామి ।

## దూర్వాయుగ్మ పూజ

గణాధిపాయ నమః
దూర్వాయుగ్మేన పూజయామి ।
ఉమా పుత్రాయ నమః
దూర్వాయుగ్మేన పూజయామి ।
ఆఖువాహనాయ నమః
దూర్వాయుగ్మేన పూజయామి ।
ఈశపుత్రాయ నమః
దూర్వాయుగ్మేన పూజయామి ।
సర్వసిద్ధిప్రదాయ నమః
దూర్వాయుగ్మేన పూజయామి ।
ఇభవక్త్రాయ నమః
దూర్వాయుగ్మేన పూజయామి ।
మూషిక వాహనాయ నమః
దూర్వాయుగ్మేన పూజయామి ।
కుమార గురవే నమః
దూర్వాయుగ్మేన పూజయామి ।

# శ్రీ గణపతి అష్టోత్తర శతనామావళి

ఓం గజాననాయ నమః
ఓం గణాధ్యక్షాయ నమః
ఓం విఘ్నరాజాయ నమః
ఓం వినాయకాయ నమః
ఓం ద్వైమాతురాయ నమః
ఓం ద్విముఖాయ నమః
ఓం ప్రముఖాయ నమః
ఓం సుముఖాయ నమః
ఓం కృతినే నమః
ఓం సుప్రదీపాయ నమః
ఓం సుఖనిధయే నమః
ఓం సురాధ్యక్షాయ నమః
ఓం సురారిఘ్నాయ నమః
ఓం మహాగణపతయే నమః
ఓం మాన్యాయ నమః
ఓం మహాకాలాయ నమః
ఓం మహాబలాయ నమః
ఓం హేరంబాయ నమః
ఓం లంబకర్ణాయ నమః
ఓం హ్రస్వగ్రీవాయ నమః
ఓం మహోదరాయ నమః
ఓం మహోత్కటాయ నమః
ఓం మహావీరాయ నమః
ఓం మంత్రిణే నమః
ఓం మంగళ స్వరూపాయ నమః
ఓం ప్రమదాయ నమః
ఓం ప్రథమాయ నమః
ఓం ప్రాజ్ఞాయ నమః
ఓం విఘ్నకర్త్రే నమః
ఓం విఘ్నహంత్రే నమః
ఓం విశ్వనేత్రే నమః
ఓం విరాటత్పయే నమః
ఓం శ్రీపతయే నమః
ఓం శృంగారిణే నమః
ఓం ఆశ్రిత వతలాయ నమః
ఓం శివప్రియాయ నమః
ఓం శీఘ్రకారిణే నమః
ఓం శాశ్వతాయ నమః

ఓం బలాయ నమః
ఓం బలోత్థితాయ నమః
ఓం భవాత్మజాయ నమః
ఓం పురాణ పురుషాయ నమః
ఓం పూష్ణే నమః
ఓం పుష్కరక్షిప్తవారిణే నమః
ఓం అగ్రగణ్యాయ నమః
ఓం అగ్రపూజ్యాయ నమః
ఓం అగ్రగామినే నమః
ఓం మంత్రకృతే నమః
ఓం చామీకర ప్రభాయ నమః
ఓం సర్వాయ నమః
ఓం సర్వోపన్యాసాయ నమః
ఓం సర్వకర్త్రే నమః
ఓం సర్వనేత్రే నమః
ఓం సర్వసిద్ధి ప్రదాయ నమః
ఓం సర్వసిద్ధయే నమః
ఓం పంచహస్తాయ నమః
ఓం పార్వతీనందనాయ నమః
ఓం ప్రభవే నమః
ఓం కుమార గురవే నమః
ఓం అక్షోభ్యాయ నమః
ఓం కుంజరాసుర భంజనాయ నమః
ఓం ప్రమోదాయ నమః
ఓం మోదక ప్రియాయ నమః
ఓం కాంతిమతే నమః
ఓం ధృతిమతే నమః
ఓం కామినే నమః
ఓం కపిత్థ పనస ప్రియాయ నమః
ఓం బ్రహ్మచారిణే నమః
ఓం బ్రహ్మరూపిణే నమః
ఓం బ్రహ్మ విద్యాధిపాయ నమః
ఓం విష్ణవే నమః
ఓం విష్ణుప్రియాయ నమః
ఓం భక్తజీవితాయ నమః
ఓం జితమన్మథాయ నమః
ఓం ఐశ్వర్య కారణాయ నమః
ఓం జ్యాయనే నమః

ఓం యక్షకిన్నర సేవితాయ నమః
ఓం గంగాసుతాయ నమః
ఓం గణాధీశాయ నమః
ఓం గంభీర నినదాయ నమః
ఓం వటవే నమః
ఓం అభీష్టవరదాయినే నమః
ఓం జ్యోతిషే నమః
ఓం భక్తనిధయే నమః
ఓం భావగమ్యాయ నమః
ఓం మంగళప్రదాయ నమః
ఓం అవ్యక్తాయ నమః
ఓం అపాకృత పరాక్రమాయ నమః
ఓం సత్యధర్మిణే నమః
ఓం సఖ్యే నమః
ఓం సరసాంబునిధయే నమః
ఓం మహేశాయ నమః
ఓం దివ్యాంగాయ నమః
ఓం మణికింకిణీ మేఖలాయ నమః
ఓం సమస్త దేవతా మూర్తయే నమః
ఓం సహిష్ణవే నమః
ఓం సతతోత్థితాయ నమః
ఓం విఘాతకారిణే నమః
ఓం విశ్వక్దృశే నమః
ఓం విశ్వరక్షా కృతే నమః
ఓం కళ్యాణ గురవే నమః
ఓం ఉన్మత్తవేషాయ నమః
ఓం అపరాజితే నమః
ఓం సమస్త జగదాధారాయ నమః
ఓం సర్వైశ్వర్య ప్రదాయ నమః
ఓం ఆక్రాన్త చిదచిత్ప్రభవే నమః
ఓం శ్రీ విఘ్నేశ్వరాయ నమః



(శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః
అష్టోత్తర శతనామ పూజాం సమర్పయామి)

**ధూపమ్:**

(అగరువత్తులను వెలిగించి ఆ ధూపాన్ని గణపతికి కుడి చేతితో చూపించాలి. అంతేగానీ అగరువత్తును చుట్టూ తిప్పకూడదు)

దశాంగం గుగ్గులోపేతం సుగంధం సుమనోహరం ॥
ఉమా సుత నమస్తుభ్యం గృహాణవరదో భవ ॥
శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః ధూపమాఘ్రాపయామి.

**దీపమ్:**

(కర్పూర దీపాన్నిగానీ, నేతి దీపాన్నిగానీ కుడిచేతితో భగవంతునికి చూపాలి) స్వాజ్యంత్రివర్తి సంయుక్తం వహ్నినా ద్యోతితం మయా ।
గృహాణ మంగళం దీపం ఈశపుత్ర నమోస్తుతే ॥
శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః
దీపం దర్శయామి ॥

**నైవేద్యమ్:**

(ముందుగా నేలపై పసుపునీళ్ల చల్లి, ముగ్గు వేసి దానిపై గణపతికి నివేదించాల్సిన అన్ని ఫలాలను, పిండివంటలను పళ్లెంలో ఒక ఆకు వేసి ఆ ఆకులో పెట్టి ఉంచాలి.

వాటిపై ఈ క్రింది మంత్రంతో నీళ్ల చల్లాలి)
ఓమ్ భూర్భువస్సువః । ఓం తత్సవితుర్వరేణ్యం ।
భర్గోదేవస్య ధీమహి । ధియోయనః ప్రచోదయాత్ ॥
(పుష్పంతో నీటిని పదార్థాల చుట్టూ తిప్పాలి)
ఓమ్ సత్యంత్వర్తేన పరిషించామి ॥
(అని సూర్యోదయం తర్వాత చెప్పాలి)
ఓమ్ ఋతంత్వా సత్యేన పరిషించామి ॥
(అని సూర్యాస్తమయం తరువాత చెప్పాలి)
సుగంధాన్ సుకృతాంశ్చైవ మోదకాన్
ఘృతపాచితాన్ నైవేద్యం గృహ్యతాం
దేవచణముద్గైః ప్రకల్పితాన్ ।
భక్ష్యం భోజ్యం చ లేహ్యంచ చోష్యం పానీయ మేవచ ।
ఇదం గృహాణ నైవేద్యం మయాదత్తం వినాయక ॥
శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః
మహా నైవేద్యం సమర్పయామి.

(పుష్పంతో నీటిని రెండు సార్లు పళ్లెంలో విడిచిపెట్టాలి)

ఓమ్ అమృతమస్తు । ఓమ్ అమృతోపస్తరణమసి ॥
(అయిదు సార్లు ఎడమ చేతితో కుడి మోచేయిని పట్టుకుని కుడి చేతితో గణపతి వైపు నైవేద్యాన్ని చూపాలి)
ఓమ్ ప్రాణాయా స్వాహా ।
ఓమ్ అపానాయ స్వాహా ।
ఓమ్ వ్యానాయ స్వాహా ।
ఓమ్ ఉదానాయ స్వాహా ।
ఓమ్ సమానాయ స్వాహా ॥
(తరువాత సమర్పయామి అన్నప్పుడల్లా పుష్పంతో పళ్లెంలో నీళ్ల వదలాలి)
మధ్యే మధ్యే పానీయం సమర్పయామి ।
అమృతాపిధానమసి ఉత్తరోపశనం సమర్పయామి ॥
హస్తౌ ప్రక్షాళయామి ॥ పాదౌ ప్రక్షాళయామి ॥
శుద్ధాచమనీయం సమర్పయామి ॥

**తాంబూలమ్:**

(మూడు తమలపాకులు, వక్కలు, అక్షతలు, పుష్పం, ఫలం, సుగంధ ద్రవ్యాలు, దక్షిణలతో తాంబూలాన్ని గణపతి వద్ద ఉంచాలి)
పూగీ ఫల సమాయుక్తం నాగవల్లీ దళైర్యుతం ।
కర్పూర చూర్ణ సంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్ ॥
శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః
తాంబూలం సమర్పయామి ॥
సదానంద విఘ్నేశ పుష్కలాని ధనాని చ ।
భూమ్యాం స్థితాని భగవాన్ స్వీకురుష్వ వినాయక ॥
శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః
సువర్ణ పుష్పం సమర్పయామి ॥

**నీరాజనమ్:**

(హారతి కర్పూరాన్ని వెలిగించి ఆ దీపాన్ని తిప్పుతూ గణపతికి చూపించాలి)
ఘృతవర్తి సహస్రైశ్చ కర్పూరశకలైస్తదా ।
నీరాజనం మయాదత్తం గృహాణ వరదోభవ ॥
సమ్రాజంచ విరాజంచ అభిశ్రీః యాచనోగృపే
లక్ష్మీరాష్ట్ర్యయాముఖే తయామా సగ్ం సృజామసి ॥
సంతత శ్రీరస్తు ॥
సమస్త సన్మంగళానిభవంతు ।
నిత్య శ్రీరస్తు నిత్య మంగళాని భవంతు ॥
శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః
నీరాజనం దర్శయామి ॥
నీరాజనానంతరం ఆచమనీయం సమర్పయామి ॥
(అని పుష్పంతో పళ్లెంతో పళ్లెంలో నీటిని విడవాలి)



**మంత్రపుష్పమ్**

(ఇక్కడ మంత్రపుష్పాన్ని పెద్దదిగానీ, చిన్నదిగానీ చెప్పవలెను. రానివారు ఈ శ్లోకాలతో మంత్రపుష్పాన్ని సమర్పించాలి)
గణాధిప నమస్తేస్తు ఉమా పుత్రా విఘ్ననాశన
వినాయకేశతనయ సర్వసిద్ధి ప్రదాయక ॥
ఏక దంతైక వదన తథా మూషిక వాహన ।
ఏక దంతైక వదన తథా మూషికవాహన ॥

కుమార గురవే తుభ్యమర్పయామి సుమాంజలిమ్ ॥
తత్పురుషాయ విద్మహే
వక్రతుండాయ ధీమహి ।
తన్నోదంతిః ప్రచోదయాత్
శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః
మంత్రపుష్పాంజలిం సమర్పయామి.

**ఆత్మప్రదక్షిణ నమస్కారమ్ :**

(పువ్వులు, అక్షతలు తీసుకుని లేచి నిలబడి నమస్కారం చేయాలి. అంతేగానీ తన చుట్టూ తాను తిరగకూడదు)

ప్రదక్షిణం కరిష్యామి
సతతం మోదకప్రియ ।
నమస్తే విఘ్నరాజాయ ।
నమస్తే విఘ్ననాశన ॥
యానికానిచ పాపాని
జన్మాంతర కృతానిచ ।
తాని తాని ప్రణశ్యంతి
ప్రదక్షిణ పదే పదే ।
పాపోహం పాపకర్మాణాం
పాపాత్మా పాపసంభవః
త్రాహిమాం కృపయాదేవ
శరణాగత వత్సల ।
అన్యధా శరణం నాస్తి
త్వమేవ శరణం మమ ।
తస్మాత్కారుణ్యభావేన
రక్షరక్ష గణాధిప ॥
శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః
ఆత్మప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి.

(మూడు సార్లు చుట్టూ తిరిగి స్వామికి సాష్టాంగ నమస్కారం చేయాలి)



**ప్రార్థన :**

(పుష్పాక్షతలతో ప్రార్థించి, తరువాత వాటిని గణపతి పాదాల వద్ద ఉంచాలి)

నమస్తుభ్యం గణేశాయ నమస్తే విఘ్ననాశన ।
ఈప్సి తంమేవరం దేహి పరత్ర చ పరాంగతిమ్ ॥
వినాయక నమస్తుభ్యం సతతం మోదకప్రియ ।
నిర్విఘ్నం కురుమేదేవ సర్వకార్యేషు సర్వదా ॥
అపరాధ సహస్రాణి క్రియంతే అహర్నిశం
మయా పుత్రోయమితి మామత్వా క్షమస్వ గణనాయక ॥
శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః
ప్రార్థన నమస్కారాన్ సమర్పయామి ॥

(భుజం మీది కండువాను నడుముకు చుట్టుకుని సాష్టంగ నమస్కారం చేయాలి)

ఉరసా శిరసా దృష్ట్యా మనసా వచసా తథా ।
పాదాభ్యాం కరాభ్యాం కర్ణాభ్యాం ప్రణామోష్టాంగ ఉచ్యతే ॥
శ్రీ సిద్ధి బుద్ధి సమతే సిద్ధి వినాయక స్వామినే నమః
సాష్టాంగ నమస్కారాన్ సమర్పయామి ॥

**పునఃపూజ :**

(పుష్పాక్షతలను గణపతి పాదాల వద్ద ఉంచాలి)
ఛత్రమాచ్ఛాదయామి । చామరేణ వీచయామి ॥
తృత్యం దర్శయామి ।
గీతం శ్రావయామి ।
ఆందోళికా నారోహయామి ।
గజానారోహయామి । అశ్వానారోహయామి ।
సమస్త రాజోపచార, భక్త్యోపచార, శక్త్యోపచార పూజాన్ సమర్పయామి ॥

స్వామిపై పుష్పాక్షతలు వేయాలి)

శ్లో॥ మంత్రహీనం క్రియాహీనం
భక్తిహీనం గణాధిపతి
యత్పూజితం యమాదేవ
పరిపూర్ణంత దస్తుతే అనేన పూజా విధానేన
శ్రీ మహాగణాధిపతి సుప్రీత సుప్రసన్నో వరదో భవంతు.

(నేను చేసిన పూజలో మంత్రలోపము, క్రియాలోపము, భక్తిలోపము ఉన్నను అవవీనన్న తొలగిపోవుగాక. గణపతి ఈ పూజతో సంతృప్తి పొందుగాక)

**అపరాధ ప్రార్థన :**

(రెండు చేతులు జోడించి గణపతికి నమస్కరించి, చెంపలు వేసుకోవాలి)

అపరాధ సహస్రాణి క్రియంతేహం అహర్నిశా ।
పుత్రోయమితి మామత్వాక్షమస్వ గణనాయక ॥
ఆవాహనం నజానామి నజానామి విసర్జనం ।
పూజాంచైన నజానామి క్షమ్యతాం గణనాయక ॥
శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః
అపరాధ నమస్కారాన్ సమర్పయామి.

(ఈ క్రింది మంత్రాలను చెబుతూ అక్షతలను నీటితో పళ్లెంలో విడిచిపెట్టాలి)

అనేన మయాకృతేన కల్పోక్త ప్రకారేణ గకార గణపతి అష్టోత్తర శతనామ సహిత యావచ్ఛక్తి ధ్యానావాహనాది షోడశోపచార పూజానేన భగవాన్ సర్వాత్మకః శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామిన్ సుప్రీతః సుప్రసన్నః వరదో భవతు.

ఓం గోవిందాయ నమః

ఓం విష్ణవే నమః

ఓం మధుసూదనాయ నమః

ఓం త్రివిక్రమాయ నమః

ఓం వామనాయ నమః

ఓం శ్రీధరాయ నమః

ఓం హృషీకేశాయ నమః

ఓం పద్మనాభాయ నమః

ఓం దామోదరాయ నమః

ఓం సంకర్షణాయ నమః

ఓం వాసుదేవాయ నమః

ఓం ప్రద్యుమ్నాయ నమః

ఓం అనిరుద్ధాయ నమః

ఓం పురుషోత్తమాయ నమః

ఓం అధోక్షజాయ నమః

ఓం నారసింహాయ నమః

ఓం అచ్యుతాయ నమః

ఓం జనార్ధనాయ నమః

ఓం ఉపేంద్రాయ నమః

ఓం హరయే నమః

ఓం హరయే నమః

ఓం శ్రీకృష్ణాయ నమః



# శ్రీ గణేశ ప్రార్థన

తుండమునేకదంతమును తోరపు బొజ్జయు
వామహస్తమున్
మెండుగ మ్రోయు గజ్జెలును మెల్లని చూపులు
మందహాసమున్
కొండొక గుజ్జురూపమున కోరిన విద్యలకెల్ల నొజ్జయై
యుండెడి
పార్వతీ తనయ ఓయి గణాధిప నీకు మ్రొక్కెదన్ ।
తొలుత నవిఘ్నమస్తనుచు ధూర్జటినందన నీకు మ్రొక్కెదన్
ఫలితము సేయుమయ్య నిను ప్రార్థన చేసెద నేకదంత
నా వలపటి చేతి గంటమున వాక్కున నెప్పుడు బాయకుండు
మీ తలపున నిన్ను వేడెద దైవగణాధిప । లోకనాయకా ।
తలచితినే గణనాథుని తలచితినే విఘ్నపతిని
తలచిన పనిగా దలచితినే హేరంబుని
దలచితి నా విఘ్నముల దొలగుట కొఱకున్ ।
అటుకులు కొబ్బరిపలుకులు చిటిబెల్లము
నానుబ్రాలు చెరకు రసంబున్
నిటలాక్షు నగ్రసుతునకు
పటుతరముగ విందుసేతు ప్రార్థించు మదిన్

**ఉద్వాసనమ్:**

**(ఈ క్రింది మంత్రంతో గణపతి ప్రతిమను ఈశాన్య దిశగా మూడు సార్లు కదపవలెను)**

యజ్ఞేన యజ్ఞమయజంత దేవాః ।
తాని ధర్మాణి ప్రథమాన్యాసన్ ॥
తేహనాకం మహిమానస్య చంతే ।
యత్రపూర్వే సాధ్యాస్సంతి దేవాః ॥

శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామిన్
యథా స్థాన ముద్వాసయామి ॥
పూజా విధానం సంపూర్ణమ్.

## సంకట నాశన (సంకటహర) గణేశ స్తోత్రమ్

**నారద ఉవాచ**

ప్రణమ్య శిరసాదేవం గౌరీపుత్రం వినాయకమ్ ।
భక్తావాసం స్మరేన్నిత్య మాయుః కామార్థ సిద్ధయే ॥

ప్రథమం వక్రతుండం చ ఏకదంతం ద్వితీయకమ్ ।
తృతీయం కృష్ణపింగాక్షం గజవక్త్రం చతుర్థకమ్ ॥

లంబోదరం పంచమం చ షష్ఠం వికటమేవ చ ।
సప్తమం విఘ్నరాజం చ ధూమ్రవర్ణం తథాష్టమమ్ ॥

నవమం ఫాలచంద్రం చ దశమం తు వినాయకమ్
ఏకాదశం గణపతిం ద్వాదశం తు గజాననమ్ ॥

ద్వాద శైతాని నామాని త్రిసంధ్యం యః పఠేన్నరః ।
న చ విఘ్నభయం తస్య సర్వసిద్ధికరం ప్రభో ॥
విద్యార్థీ లభతే విద్యాం ధనార్థీ లభతే ధనమ్ ॥

పుత్రార్థీ లభతే పుత్రా న్మోక్షార్థీ లభతే గతిమ్ ।
జపే ద్గణపతి స్తోత్రం షడ్భిర్మాసైః ఫలం లభేత్ ॥

సంవత్సరేణ సిద్ధిం చ లభతే నాత్ర సంశయః ॥


అష్టభ్యో బ్రాహ్మణేభ్యశ్చ లిఖిత్వా యః సమర్పయేత్ ।
తస్య విద్యా భవేత్సర్వా గణేశస్య ప్రసాదతః ॥



# వినాయకుని దండకము

శ్రీ పార్వతీ పుత్ర లోకత్రయీ స్తోత్ర,
సత్పుణ్యచారిత్ర, భద్రేభవక్త్రా మహాకాయ,
కాత్యాయనీ నాథ సంజాత స్వామీ శివాసిద్ధి విఘ్నేశ,
నీ పాద పద్మంబులన్, నీదు కంఠంబు నీ బొజ్జ
నీ మోము నీ మౌళి బాలేందు ఖండంబు
నీ నాల్గు హస్తంబులన్నీ కరాళంబు నీ పెద్ద వక్త్రంబు
దంతంబు నీ పాద యుగ్మంబు లంబోదరంబున్
సదామూషికాశ్వంబు నీ మందహాసంబు నీ చిన్ని
తొండంబు నీ గుజ్జు రూపంబు నీ శూర్పకర్ణంబు
నీ నాగయజ్ఞోపవీతంబు నీ భవ్య రూపంబు దర్శించి
హర్షించి సంప్రీతి మ్రొక్కంగ శ్రీ గంధమున్ గుంకుమం
బక్షతలాజులున్ చంపకంబున్ తగన్ మల్లెల న్మొల్లలన్మంచి
చేమంతులున్ తెల్లగన్నేరులన్ మంకెలన్ పొన్నలన్
పువ్వులు న్మంచి దుర్వంబులందెచ్చి శాస్త్రోక్త రీతిన్
సమర్పించి పూజించి సాష్టాంగంబు జేసి విఘ్నేశ్వరా
నీకు టెంకాయలుం పొన్నంటిపండున్ మరిస్మంచివౌ
ఇక్షుఖండంబులు, రేగుబండ్లప్పడాల్ వడల్ నేతిబూరెల్
మరీన్ గోధుమప్పంబులు న్వడల్ పున్గులున్ గారెలున్
చొక్కమౌ చల్మిడిన్ బెల్లమున్ తేనెయుం జున్ను
బాలాజ్యమున్నానుబియ్యంబు చామ్రంబ బిల్వంబు మేల్
బంగరున్ బళ్లెమందుంచి నైవేద్యముంబంచనీ రానంబున్
నమస్కారముల్ జేసి విఘ్నేశ్వరా నిన్ను బూజింపకే
యన్యదైవంబుల్ ప్రార్థనల్చేయుటల్ కాంచనం బొల్లకే
యిన్ముదాగోరు చందంబుగారే మహాదేవ యో భక్తమందార
యో సుందరాకార యోభాగ్య గంభీర యోదేవ చూడామణి
లోక రక్షామణి బంధు చింతామణీ స్వామి నిన్నెంచ
నేనెంత నీ దాస దాసాది దాసుండ శ్రీ దొంత
రాజన్వయుండ రామాభి ధానుండ నన్నిప్డు చేపట్టి
సుశ్రేయునింజేసి శ్రీమంతుగనూచి హృత్పద్మ
సింహాసనారూఢతన్నిల్పి కాపాడుటేకాదు నిన్గొల్చి ప్రార్థించు
భక్తాళికిన్ కొంగు బంగారమై కంటికిన్ రెప్పవై
బుద్ధియున్విద్య యున్నాడియున్ బుత్ర పౌత్రాభివృద్ధిన్
దగన్గల్గగా జేసి పోషించు మంటిన్ గృపన్ గావుమంటిన్

**మహాత్మా! ఇవే వందనంబుల్**
**శ్రీ గణేశా నమస్తే నమస్తే నమః**





# విఘ్నేశ్వరుని మంగళహారతులు

శ్రీ శంభుతనయునకు సిద్ధిగణనాథునకు వాసిగల దేవతా
వంద్యునకును ఆ సరసవిద్యలకు ఆదిగురువైనట్టి
భూసురోత్తమ లోకపూజ్యునకును
జయ మంగళం నిత్య శుభమంగళం!

నేరేడు మారేడు నెలవంక మామిడి దూర్వారచెంగల్వ
ఉత్తరేణు వేరువేరుగా దెచ్చి వేడ్కతో పూజింతు పర్వమున
దేవ గణపతికి నెపుడు ॥ జయ ॥

సుచిరముగ భాద్రపద శుద్ధచవితి యందు పొసగ సజ్జనులచే
పూజగొల్తు శశి చూడరాదన్న జేకొంటినొక వ్రతము పర్వమున
దేవగణపతికి నిపుడు ॥ జయ ॥

పానకము వడపప్పు పనస మామిడి పండ్లు దానిమ్మ ఖర్జూర
ద్రాక్షపండ్లు తేనెతో మాగిన తియ్య మామిడిపండ్లు మాకు
బుద్ధినిచ్చు గణపతికి నిపుడు ॥ జయ ॥

ఓ బొజ్జ గణపయ్య నీ బంటు నేనయ్య ఉండ్రాళ్ల మీదికి
దండుపంపు కమ్మనీ నెయ్యియు కడుముద్దపప్పును
బొజ్జనిండుగ దినుచును పొరలుచును ॥ జయ ॥

వెండి పళ్లెములోన వేవేల ముత్యాలు కొండలుగ నీలములు
కలయబోసి మెండుగను హారములు మెడనిండ వేసికొని
దండిగా నీకిత్తు ధవళారతి ॥ జయ ॥

పువ్వులను నినుగొల్తు పుష్పాల నినుగొల్తు గంధాల నినుగొల్తు
కస్తూరినీ ఎప్పుడూ నినుగొల్తు ఏకచిత్తమ్మున పర్వమున
దేవగణపతికి నిపుడు ॥ జయ ॥

ఏకదంతంబున ఎల్లగజవదనంబు బాగైన తొండంబు వలపు
కడుపు జోకయిన మూషికము పరక నెక్కాడుచు భవ్యుడగు
దేవ గణపతికి నిపుడు ॥ జయ ॥

మంగళము మంగళము మార్తాండ తేజునకు మంగళము
సర్వజ్ఞ వందితునకు మంగళము ముల్లోక మహిత
సంచారునకు మంగళము దేవ గణపతికి నిపుడు ॥ జయ ॥

సిద్ధి విఘ్నేశ్వర ప్రసిద్ధిగా పూజింతు ఒనరంగ నిరువది
యొక్క పత్రి దానిమ్మ మరువమ్ము దర్భ విష్ణుక్రాంత
యుమ్మెత్త దూర్వార యుత్తరేణి ॥ జయ ॥

కలువలు మారేడు గన్నేరు జిల్లేడు దేవకాంచన రేగు దేవదారు
జాజి బలురక్కసి జమ్మి దాసనపువ్వు గరిక మాచిపత్రి మంచి
మొలక ॥ జయ ॥

అగరు గంధాక్షతల ధూప దీప నైవేద్య తాంబూల
పుష్పోపహారములను భాద్రపద శుద్ధ చవితిని కుడుములు
నానుబాలు ఉండ్రాళ్ల పప్పు ॥ జయ ॥

పాయసము జున్ను తేనెయు భక్తిమీర కోరి పూజింతు
నిన్నెపుడు కోర్కెలలర ॥ జయ ॥

బంగారు చెంబుతో గంగోదకము దెచ్చి సంగతిగ శిశువునకు
జలకమార్చి మల్లెపువ్వుల దెచ్చి మురహరిని పూజింతు
రంగైన నా ప్రాణలింగమునకు ॥ జయ ॥

పట్టు చీరలు మంచి పాడిపంటలు గల్గి ఘనముగా
కనకములు కరులు హరులు యిష్ట సంపదలిచ్చి యేలిన
స్వామికి పట్టభద్రుని దేవగణపతికి నిపుడు ॥ జయ ॥

ముక్కంటి తనయుడని ముదముతో నేనును చక్కనైన
వస్తుసమితి గూర్చి నిక్కముగ మనమును నీ యందె నేనిల్పి
ఎక్కుడగు పూజలాలింప జేతు ॥ జయ ॥

మల్లెలా మొల్లలా మంచి సంపెంగలా చల్లనైనా
గంధసారములను ఉల్లమలరగ మంచి ఉత్తమపు పూజలు
కొల్లలుగ నేజేతు కోరి విఘ్నేశ ॥ జయ ॥

దేవాదిదేవునకు దేవతారాధ్యునకు దేవేంద్రవంద్యునకు
దేవునకును దేవతలు మిముగొల్చి తెలిసి పూజింతురు
భవ్యుడగు దేవగణపతికి నిపుడు ॥ జయ ॥

చెంగల్వ చేమంతి చెలరేగి గన్నేరు తామరలు తంగేడు
తరచుగాను పుష్పజాతులు తెచ్చి పూజింతు నేనిపుడు
బహుబుద్ధి గణపతికి బాగుగాను ॥ జయ ॥

మారేడు మామిడి మాదీఫలంబులు ఖర్జూర పనసలును
కదళికములు నేరేడు నెంవంది టెంకాయ తేనెయు చాలగా
నిచ్చెదరు చనువుతోడ ॥ జయ ॥

ఓ బొజ్జగణపతి ఓర్పుతో రక్షించి కాచి నన్నేలు మీ
కరుణతోను మా పాల గలవని మహి మీద నెల్లపుడు
కొనియాడుచుందును కోర్కెదీర
జయమంగళం నిత్య శుభమంగళం.



# విఘ్నేశ్వరుని కథా ప్రారంభము



(అక్షతలు చేతిలో వుంచుకుని కథ వినాలి)

**సూతమహాముని** శౌనకాది మునులకు విఘ్నేశ్వరోత్పత్తియు, చంద్రదర్శన దోషకారణంబును, తన్నివారణమును చెప్పదొడంగెను.

పూర్వము గజరూపముగల రాక్షసేశ్వరుండు శివుని గురించి ఘోర తపంబొనర్చెను.

అతని తపమునకు మెచ్చి పరమేశ్వరుడు ప్రత్యక్షమై "వరంబు కోరుకోమనెను".

అంత గజాసురుండు పరమేశ్వరుని స్తుతించి "స్వామీ! నీ వెల్లప్పుడు నా యుదరమందు వసించి యుండుమని" కోరెను.

భక్త సులభుండగు నా పరమేశ్వరుడు అతని కోర్కె దీర్చి గజాసురుని యుదరమందు ప్రవేశించి సుఖంబున నుండెను.

కైలాసమున పార్వతీదేవి భర్త జాడ తెలియక పలు తెరంగుల నన్వేషించుచు కొంత కాలమునకు గజాసుర గర్భస్థుడగుట తెలిసికొని రప్పించుకొను మార్గము గానక పరితపించుచు విష్ణుమూర్తిని ప్రార్థించి తన పతి వృత్తాంతము తెలిపి–

"మహాత్మా! నీవు పూర్వము భస్మాసురుని బారి నుండి నా పతిని రక్షించి నాకు యొసంగితివి. ఇప్పుడు కూడా నుపాయాంతరముచే నా పతిని రక్షింపుము" అని విలపింప–

శ్రీహరి యా పార్వతిని నూరడించి పంపె. అంత నా హరి బ్రహ్మాది దేవతలను పిలిపించి, గజాసుర సంహారమునకు గంగిరెద్దు మేళమే యుక్తమని నిశ్చయించి, నందిని గంగిరెద్దుగా నలంకరించి–

బ్రహ్మాది దేవతలందరిచేతను తలొక వాద్యమును ధరింపజేసి, తానును చిరుగంటలు, సన్నాయిలు దాల్చి గజాసుర పురంబు జొచ్చి జగన్మోహనంబుగా నాడించుచుండగా– గజాసురుండు విని, వారలను తన చెంతకు పిలిపించి తన భవనమందు నాడింప నియోగించెను.

బ్రహ్మాది దేవతలు వాద్య విశేషంబుల బోరు సలుప జగన్నాటక సూత్ర ధారియగు నా హరి చిత్ర విచిత్ర కరంబుగ గంగిరెద్దును ఆడించగా, గజాసురుండు పరమానంద భరితుడై–

"మీకేమి కావలయునో కోరుడొసంగెదననిన"–

హరి వానిని సమీపించి "ఇది శివుని వాహనమగు నంది. శివుని కనుగొనుటకై వచ్చె. కావున శివునొసంగుమనెను".

ఆ మాటలకు గజాసురుడు నివ్వెరపడి, అతనిని రాక్షసాంతకుడగు శ్రీహరిగా నెరింగి, తనకు మరణమే నిశ్చయమనుకొనుచు "తన గర్భస్థుండగు పరమేశ్వరుని నా శిరసు త్రిలోక పూజ్యముగా జేసి, నా చర్మము నీవు ధరింపుమని" ప్రార్థించి విష్ణుమూర్తికి అంగీకారము తెలుప నాతడు నందిని ప్రేరేపించెను.

నందియు తన శృంగములచే గజాసురుని చీల్చి సంహరించెను.

అంత శివుడు గజాసుర గర్భము నుండి బహిర్గతుడై విష్ణుమూర్తిని స్తుతించెను.

అంత నా హరి "దుష్టాత్ములకిట్టి వరంబు లీయరాదు... ఇచ్చినచో పామునకు పాలుపోసినట్లగునని" ఉపదేశించి బ్రహ్మాది దేవతలను వీడ్కొలిపి తాను వైకుంఠమున కేగెను.

శివుడు నందినెక్కి కైలాసంబున కతివేగంబున జనియె.



# వినాయకోత్పత్తి



**కైలాసంబున** పార్వతీదేవి భర్త రాకను దేవాదుల వలన విని ముదమంది అభ్యంగన స్నానమాచరించుచు నలుగు బిండితో నొక బాలునిగ జేసి, ప్రాణం బొసగి, వాకిలి ద్వారమున కాపుగా ఉంచెను.

స్నానానంతరము పార్వతి సర్వాభరణముల నలంకరించుకొనుచు పతి రాక కోసం నిరీక్షించుచుండె.

అపుడు పరమేశ్వరుడు నంది నధిరోహించి వచ్చి లోపలికి పోబోవ వాకిలి ద్వారముననున్న బాలుడడ్డగించెను.

శివుడు కోపించి త్రిశూలముతో బాలుని కంఠంబు దునిమి లోనికేగెను. అంత పార్వతీదేవి భర్తను గాంచి, ఎదురేగి, అర్ఘ్య పాద్యాదులచే పూజించె.

వారిరువురును పరమానందమున ప్రియభాషణములు ముచ్చటించుచుండ ద్వారమందలి బాలుని ప్రసంగము వచ్చె.

అంత మహేశ్వరుండు తానొనరించిన పనికి చింతించి, తాను తెచ్చిన గజాసుర శిరంబును బాలుని కతికించి ప్రాణంబు నొసంగి 'గజాననుడు' అని నామం బొసంగె.

అతనిని పుత్ర ప్రేమంబున ఉమామహేశ్వరులు పెంచుకొనుచుండిరి.

గజాననుడు తల్లిదండ్రులను పరమభక్తితో సేవించుచుండెను. అతడు సులభముగా ఎక్కి తిరుగుటకు అనిందుడను ఒక ఎలుక రాజును వాహనముగా జేసికొనెను.

కొంత కాలమునకు పార్వతీ పరమేశ్వరులకు కుమారస్వామి జనియించెను. అతడు మహాబలశాలి. అతని వాహన రాజము నెమలి. దేవతల సేనా నాయకుడై ప్రఖ్యాతి గాంచి యుండెను.

# విఘ్నేశాధిపత్యము



**ఒకనాడు** దేవతలు, మునులు పరమేశ్వరుని సేవించుచు విఘ్నముల కొక్కని అధిపతిగా తమ కొసంగుమని కోరిరి.

గజాననుడు "తాను జ్యేష్ఠుడు గనుక అయ్యాధిపత్యము తనకొసంగు మనియు",

"గజాననుడు మరుగుజ్జువాడు, అనర్హుడు, అసమర్థుడు గనుక అయ్యాధిపత్యము తన కొసంగు"మని కుమారస్వామియు తండ్రిని వేడుకొనిరి.

శివుండక్కుమారులను జూచి, "మీలో నెవ్వరు ముల్లోకములందలి పుణ్యనదులలో స్నానమాడి ముందుగా నా యొద్దకు వచ్చెదరో, వారికీ యాధిపత్యం బొసంగుదు" నని మహేశ్వరుండు పలుక,

వల్లెయని సమ్మతించి కుమార స్వామి నెమలి వాహనంబు నెక్కి వాయు వేగంబున నేగె.

అంత గజాననుడు ఖిన్నుడై, తండ్రిని సమీపించి ప్రణమిల్లి "అయ్యా! నా అసమర్థత తామెరింగియు నిట్లానతీయదగునే! నీ పాదసేవకుడను నా యందు కటాక్షముంచి తగు నుపాయంబుదెల్పి రక్షింపవే" యని ప్రార్థింప–

మహేశ్వరుడు దయాళుడై, కుమారా! ఒక్కసారి "నారాయణ మంత్రంబు పఠించు"మని నారాయణ మంత్రాన్ని ఉపదేశించె.

**"సకృత్ నారాయణేత్యుక్త్వాపుమాన్ కల్పశతత్రయం**
**గంగాది సర్వతీర్థేషు స్నాతో భవతి పుత్రక"**

అంత గజాననుడు సంతసించి, అత్యంత భక్తితో నమ్మంత్రంబు జపించుచు కైలాసంబున నుండె.

అమ్మంత్ర ప్రభావంబున అంతకు పూర్వము గంగా నదికి స్నానమాడ నేగిన కుమారస్వామికి గజాననుడు ఆ నదిలో స్నానమాడి తన కెదురుగా వచ్చుచున్నట్లు గాన్పింప, నతండును మూడు కోట్ల ఏబది లక్షల నదులలో కూడ అటులనే చూచి ఆశ్చర్యపడుచు, కైలాసంబునకేగి తండ్రి సమీపమందున్న గజాననుని గాంచి, సమస్కరించి, తన బలమును నిందించుకుని "తండ్రీ! అన్నగారి మహిమ తెలియకట్లంటిని క్షమింపుము. ఈ ఆధిపత్యంబు అన్నగారికే యొసంగు"మని ప్రార్థించెను.

అంత వరమేశ్వరునిచే భాద్రపద శుద్ధ చతుర్థినాడు గజాననునికి విఘ్నాధిపత్యం బొసంగబడియె.

ఆనాడు అందరూ విఘ్నేశ్వరుని తమ విభవముల కొలది కుడుములు, అప్పములు మొదలైన పిండివంటలు, టెంకాయలు, పాలు, తేనె, అరటిపండ్లు, పానకము, వడపప్పు మొదలైనవి సమర్పించి పూజింప.

విఘ్నేశ్వరుండు సంతుష్టుడై కుడుములు మున్నగునవి భక్షించియు, కొన్ని వాహనమున కొసంగియు, కొన్ని చేత ధరించియు మందగమనంబున సూర్యాస్తమయం వేళకు కైలాసంబున కరిగి తల్లిదండ్రులకు ప్రణామంబు సేయబోవ ఉదరము భూమి కానిన చేతులు భూమి కందవయ్యే. బలవంతంబుగ చేతులానిన చరణంబులా కాశంబు జూచె.

ఇట్లు దండ ప్రణామంబుసేయ గడు శ్రమనొందుచుండ, శివుని శిరంబున వెలయు చంద్రుడు జూచి వికటంబుగ నవ్వె.

అంత రాజ దృష్టి సోకి నరాలు కూడ నుగ్గగునను సామెత నిజమగునట్లు విఘ్నదేవుని గర్భంబు పగిలి అందున్న కుడుములు తత్ప్రదేశంబెల్లెడల దొర్లెను, అతండును మృతుండయ్యె.

పార్వతి శోకించుచు చంద్రుని జూచి, "పాపాత్ముడా! నీ దృష్టి తగిలి నా కుమారుడు మరణించెను గాన, నిన్ను చూచినవారు పాపాత్ములై నీలాపనిందలు నొందుదురుగాక" అని శపించెను.

ఆ సమయంబున సప్త మహర్షులు యజ్ఞంబు చేయుచు తమ భార్యలతో ప్రదక్షిణము చేయుచుండిరి. అగ్నిదేవుడు ఋషిపత్నులను చూచి మోహించి శాప భయంబున అశక్తుడై క్షీణించుచుండగా. నయ్యది అగ్ని భార్యయగు స్వాహాదేవి గ్రహించి, అరుంధతీ రూపము దక్క తక్కిన ఋషిపత్నుల రూపంబు తానే దాల్చి పతికి ప్రియంబు చేసె, ఋషులద్దానింగనుగొని అగ్నిదేవునితో నున్నవారు తమ భార్యలేయని శంకించి తమ భార్యలను విడనాడిరి.



# ఋషిపత్నులకు నీలాపనిందలు

పార్వతీ శాపానంతరము ఋషిపత్నులు చంద్రుని చూచుటచే వారికట్టి నీలాపనింద కలిగినది.

ఋషిపత్నుల యాపద పరమేష్ఠికి దెల్ప నాతండ సర్వజ్ఞుండగుటచే అగ్నిహోత్రుని భార్యయే ఋషిపత్నుల రూపంబు దాల్చి వచ్చుటం దెల్పి సప్త ఋషులను సమాధానపరచె. వారితో కూడా బ్రహ్మ కైలాసంబున కేతెంచి, ఉమా మహేశ్వరుల సేవించి మృతుడై పడియున్న విఘ్నేశ్వరుని బ్రతికించి ముదంబుగూర్చె.

అంత దేవాదులు, "ఓ పార్వతీ దేవీ! నీ శాపంబున లోకంబులకెల్ల కీడు వాటిల్లుచున్నది. దాని నుపసంహరింపుమని" ప్రార్థింప, పార్వతి సంతసించి, "ఏ దినంబున విఘ్నేశ్వరుని చూచి చంద్రుడు నవ్వెనో నా దినంబున చంద్రుని జూడరాదని" శాపోపశమనంబు నొసంగె.


అంత బ్రహ్మాదులు సంతసించి తమ గృహంబులకేగి, భాద్రపద శుద్ధ చతుర్థియందు చంద్రుని జూడక జాగరూకులై సుఖంబుగ ఉండిరి.

# శమంతకోపాఖ్యానము

**ద్వాపర** యుగంబున ద్వారకా వాసియగు శ్రీకృష్ణుని నారదుడు దర్శించి, స్తుతించి ప్రియ సంభాషణములు జరుపుచు, "స్వామీ! సాయం సమయమయ్యె.. నేడు వినాయక చతుర్థి. పార్వతీదేవి శాపంబుచే చంద్రుని జూడరాదు గాన నిజ గృహంబున కేగెద శెలవిండు" అని పూర్వ వృత్తాంతమంతయు శ్రీకృష్ణునికి తెల్పి, నారదుడు స్వర్గలోకమున కేగెను.

అంత శ్రీకృష్ణుడు ఆనాటి రాత్రి చంద్రుని నెవ్వరూ చూడరాదని పురంబున చాటించెను.

శ్రీకృష్ణుడు క్షీర ప్రియుండుగాన, నాటి రాత్రి తాను మింటి వంక చూడక గోష్ఠమునకు బోయి పాలు పితుకుచు, పాలలో చంద్రుని ప్రతిబింబమును జూచి, "ఆహా! ఇక నాకెట్టి యపనింద రానున్నదో" యని సంశయమున నుండెను.



కొన్నాళ్లకు సత్రాజిత్తు అను రాజు సూర్య వరముచే శమంతకమణిని సంపాదించి, ద్వారకా పట్టణమునకు శ్రీకృష్ణ దర్శనార్థమై వచ్చెను. శ్రీకృష్ణుడాతనిని మర్యాద చేసి "ఆ మణిని తనకొసంగుమనెను".

అతడది "ఎనిమిది. బారువుల బంగారము దినంబున కొసగునట్టిది. ఇట్టి మణిని ఏ మందమతియైన నివ్వడనిన", "పోనిమ్మని" శ్రీకృష్ణుడూరుకొనెను.

అంత నొకనాడు సత్రాజిత్తు తమ్ముడు ప్రసేనుడు ఆ మణిని కంఠమున ధరించి వేటాడ నడవికి వెళ్ళగా– ఒక సింహం అతని మెడలోని మణిని మాంసఖండమని భ్రమించి, అతణ్ణి చంపి ఆ మణిని తీసుకుపోవ దారిలో నొక భల్లూకం ఆ సింగమును దునిమియాడి మణిని గొని తమ కుమార్తెకు ఆటవస్తువుగా ఒసంగెను.

మరునాడు సత్రాజిత్తు తమ్ముని మృతినాలించి, "కృష్ణుడు. మణి ఇవ్వలేదని నా సోదరుని జంపి, రత్నమపహరించెనని" నగరమున చాటెను.

కృష్ణుడది విని "నాడు క్షీరమున చంద్రబింబమును జూచిన దోష ఫలంబని" ఎంచి దాని బాపుకొన బంధు సమేతుండై యరణ్యమునకు బోయి వెదకగా నొకచోట ప్రసేన కళేబరంబును, సింగపు కాలిజాడలను, భల్లూక చరణ విన్యాసంబులు గాన్పించెను.

ఆ దారి పట్టి బోవుచుండ నొక పర్వత గుహా ద్వారంబు జూచి, పరివారమును విడిచి కృష్ణుండు లోపలికేగి అచట బాలిక ఉయ్యాలపై కట్టబడియున్న మణిని జూచి అచ్చటికి బోయి, ఆ మణిని చేతపుచ్చుకుని వచ్చుచున్నంత ఉయ్యాలలోని బాలిక యేడ్వదొడంగెను.

అంత దాదియును వింత మానిసి వచ్చెననుచు కేకలు వేసెను.

అంతట జాంబవంతుడు రోషావేశుండై చనుదెంచి శ్రీకృష్ణుని పైబడి అరచుచు, నఖంబుల గ్రుచ్చుచు, కోరల గొఱకుచు, ఘోరముగా యుద్ధము చేయ, కృష్ణుడు వానింబడద్రోసి, వృక్షముల చేతను, రాళ్ల చేతను, తుదకు ముష్టిఘాతముల చేతను రాత్రింబవళ్ళు ఎడతెగక ఇరువదెనిమిది దినంబుల యుద్ధ మొనర్ప జాంబవంతుడు క్షీణబలుండై దేహం బెల్ల భీతి జెందుచు తన బలంబును హరింపజేసిన పురుషుండు రావణ సంహారియగు శ్రీరామచంద్రునిగా తలంచి, అంజలి ఘటించి–

"దేవాది దేవా! ఆర్తజన పోషా! భక్తజన రక్షా! నిన్ను శ్రీరామచంద్రునిగా నెఱింగితి, ఆ కాలంబున నా యందలి వాత్సల్యముచే నన్ను వరంబు కోరుమని ఆజ్ఞ యొసంగ నా బుద్ధి మాంద్యంబున మీతో ద్వంద్వ యుద్ధంబు చేయవలెనని కోరుకొంటిని, కాలాంతరమున నది జరుగగలదని సెలవిచ్చితిరి. ఇప్పుడు నా కోరిక నెరవేర్చితిరి. నా శరీరమంతయు శిథిలమయ్యెను. ప్రాణములు కడబట్టె, జీవితేచ్ఛ నశించె, నా అపరాధములు క్షమించి కాపాడుమని ప్రార్థింప–

శ్రీకృష్ణుడు దయాళుడై జాంబవంతుని శరీరమంతయు తన హస్తంబున నిమిరి భయంబు బాపి, “భల్లూకేశ్వరా! శమంతకమణి నపహరించినట్లు నాపై ఆరోపించిన అపనింద బాపుగొన నిటు వచ్చితిని. గాన మణి నొసంగుము నేనేగెద” ననిన–

జాంబవంతుడు శ్రీకృష్ణునికి మణిసహితముగా తమ కుమార్తె యగు జాంబవతిని కానుకగా నొసంగెను.

అంత తన అలస్యమునకు పరితపించు బంధుమిత్ర సైన్యముల కానందంబు కలిగించె, కన్యారత్నముతోను, మణితోను శ్రీకృష్ణుడు పురంబుచేరి సత్రాజిత్తును రావించి, పిన్న పెద్దలను జేర్చి యావద్ వృత్తాంతమును చెప్పి శమంతకమణి నొసంగిన నా సత్రాజిత్తు “అయ్యో!



లేనిపోని నిందమోపి దోషంబునకు పాల్పడితి”నని విచారించి మణిసహితముగా తన కూతురు సత్యభామను శ్రీకృష్ణునికి భార్యగా సమర్పించి, తప్పు క్షమింపుమని వేడుకొనెను.

శ్రీకృష్ణుడు సత్యభామను గైకొని మణి వలదని మరల నొసంగెను.

శ్రీకృష్ణుడు శుభ ముహూర్తమున జాంబవతీ, సత్యభామలను పరిణయంబాడ నచ్చటికి వచ్చిన దేవాదులు, మునులు స్తుతించి, మీరు సమర్థులు గనుక నీలాపనింద బాపుకొంటిరి. మాకేమి గతి యని ప్రార్థింప–

శ్రీకృష్ణుడు దయాళుడై “భాద్రపద శుద్ధ చతుర్థిని ప్రమాదంబు చంద్ర దర్శనమయ్యేనేని ఆనాడు గణపతిని యథావిధిగా పూజించి ఈ శమంతకమణి కథను విని అక్షతలు శిరంబున దాల్చువార నీలాప నింద నొందకుండెదరు గాక!” అని ఆనతీయ దేవాదులు సంతసించి తమ నివాసంబుల కరిగిరి.

ఇట్లు సూత మునీంద్రుడు గణాధిపతి శాప మోక్ష వృత్తాంతంబు శౌనకాది మునులకు వినిపించి వారిని తోడ్కొని నిజాశ్రమంబున కరిగెను.

## చంద్ర దర్శన దోషశాంతి శ్లోకం

వినాయక చతుర్థినాడు చంద్రుని చూడకూడదు. పొరపాటున చూస్తే విష్ణుపురాణములోని ఈ క్రింది శ్లోకమును చదివితే ఆ దోషం తొలిగిపోతుందని నిర్ణయ సింధువులో చెప్పబడినది.

**శ్లో॥ సింహః ప్రసేన మవధీత్ సింహో జాంబవతా హతః ।**
**సుకుమారక మారోదీః తవ హ్యేషస్స్య మంతకః ॥**



# వాయన దానము

**శ్లో॥ గణేశః ప్రతిగృహ్ణాతు గణేశో వైదదాతి చ ।**
**గణేశః తారకోభాభ్యాం గణేశాయ నమో నమః**

(ఈ శ్లోకము వాయనమిచ్చువారు చెప్పవలెను)

మంత్రము దేవస్యత్వాసవితుః ప్రసవేశ్వినోర్బాహుభ్యాం పూష్ణోహస్తాభ్యామా దదా ।

(ఈ మంత్రము వాయనం పుచ్చుకొనువారు చెప్పవలెను)

(పూజ చేసినవారు ఈ క్రింది శ్లోకములను చెప్తూ ఆత్మప్రదక్షిణ నమస్కారము చేయవలెను)

**శ్లో॥ యానికానిచ పాపాని జన్మాంతర కృతాని చ**
**తానితాని ప్రణశ్యన్తి ప్రదక్షిణ పదే పదే**
**పాపోహం పాప కర్మాణాం పాపాత్మా పాప సంభవః**
**త్రాహిమాం కృపయా దేవ శరణాగత వత్సల**
**అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ**
**తస్మాత్కారుణ్య భావేన రక్షరక్ష వినాయక ॥**

సర్వేజనాస్సు ఖినో భవంతు
వినాయకుని వ్రతకల్పం సమాప్తం



# విఘ్నేశ్వరుని కళ్యాణం

**వినాయకుని వివాహం గురించి పౌరాణిక గాథ..**



ప్రళయవేళ శ్రీ మహావిష్ణువు నాభి నుంచి వచ్చిన తామరపువ్వుపై బ్రహ్మ అవతరించాడు. ప్రళయానంతరం విష్ణువు మేల్కొని జీవసృష్టి కార్యకలాపాన్ని ప్రారంభించమని తన కొడుకైన బ్రహ్మను ఆదేశించాడు.

బ్రహ్మ సృష్టి ఆరంభించాడు. కానీ అంతా వక్రంగా ఉంది. అప్పటికి ఎన్నో కల్పాలలో సృష్టి చేస్తూ వస్తున్న బ్రహ్మకు ఈ పరిణామం ఆశ్చర్యం కలిగించింది. దాంతో ఆలోచనలో పడ్డాడు.



అప్పుడు నారదుడు కార్యారంభానికి ముందు వినాయక పూజ చేయనందువల్లే ఈ వైకల్పికం వచ్చిందని గణేశార్చన చేయమని బ్రహ్మకు బోధించాడు.

బ్రహ్మ వినాయకుని కోసం కఠోర తపస్సు చేశాడు.

వినాయకుడు ప్రత్యక్షమై బ్రహ్మ ఆంతర్యాన్ని గ్రహించి జ్ఞానం, క్రియలనే శక్తులను ఉపాసించమని బోధించాడు.

బ్రహ్మ ఆ ఉపాసన చేశాడు. అప్పుడు ఆ రెండు శక్తులు సిద్ధి, బుద్ధి అనే రూపాలతో ప్రత్యక్షమయ్యాయి.

బ్రహ్మ కోరిక మేరకు వారిద్దరు ఆయన కుమార్తెలుగా జన్మించారు. ఆ తరువాత బ్రహ్మ చేసిన సృష్టి సక్రమంగా కొనసాగింది. సిద్ధి బుద్ధులు యౌవనవతులయ్యారు. వారి వివాహం చేయాలని బ్రహ్మ సంకల్పించాడు.

ఈలోగా నారదుడు కథ నడిపి సిద్ధిబుద్ధులు గణేశుని కోరుతున్నారని ఆయనకు చెప్పాడు. అందుకు వినాయకుడు అంగీకరించాడు. తరువాత గణేశుడు మిమ్మల్ని కోరుతున్నాడని సిద్ధి, బుద్ధులకు చెప్పాడు.

బ్రహ్మ సమక్షంలో వినాయకుడికి పెళ్లి జరిగింది. నూతన వధూవరులను ఆశీర్వదించి నారదుడు వినాయకుని వైపు ఆశ్చర్యంగా చూశాడు.

అతని ఆంతర్యాన్ని గ్రహించిన వినాయకుడు "నారదా! మా మధ్య కలహం వస్తుందని నీవు భావించావు. ఈ సిద్ధి బుద్ధి ఎవరో కాదు, నా ఆంతరంగిక శక్తులైన జ్ఞానం, క్రియ. అందుకే మేం మళ్లీ ఒకటయ్యాం. నీ కలహ చింతన లోకానికి ఉపకారమైంది. భవిష్యత్‌లో మానవుడు సిద్ధి, బుద్ధి సమేతుడనైన నన్ను ఆరాధిస్తే వారికి విఘ్నాలన్నీ తొలగి సుఖశాంతులు పొందుతారని చెప్పాడు.

ఇదీ వినాయకుడి పెళ్లి కథ ఆంతర్యం.

# గణేశ పూజలో గరిక ప్రాముఖ్యత

పుష్పజాతులు దెచ్చి పూజింపలేకున్న గరిక పూజను మెచ్చు ఘనుడె వండు? అని కంచర్ల సూర్యనారాయణ కవి గణపతిని గురించి ప్రస్తావించారు.

వినాయక చవితికి విఘ్నేశ్వరుణ్ణి అర్చించే 21 రకాల పత్రిలో గరికకు ఉత్తమ స్థానం ఉంది. గరికను దూర్వాయుగ్మం అని కూడా పిలుస్తారు. 21 రకాల పత్రి, తరువాత పరిమళభరిత పుష్పాలతో గణపతిని పూజించినా దుర్వాయుగ్మ పూజ తప్పనిసరి. రెండు గరిక పోచలను దేవునికి సమర్పించినా గణేశుడు ప్రీతికరంగా స్వీకరించి అందరికీ శుభాలను కలుగజేస్తాడు. దర్భలు దొరకని పరిస్థితుల్లో ప్రత్యామ్నాయంగా గరికను ఉపయోగిస్తారు.





గణేశుడు భక్తసులభుడు. ఆయనను ప్రసన్నం చేసుకునేందుకు బంగారు పుష్పాలు అవసరం లేదు. ఆ మాటకు వస్తే అసలు పుష్పాలు లేకున్నా పరవాలేదు. భక్తితో గరికను సమర్పిస్తే చాలు.. మన మనసులోని కోరికలను నెరవేరుస్తాడు. భక్తసులభుడైన గణపతి పూజకి మూర్తి లేకున్నా పసుపుముద్దతో గణేశుణ్ణి చేసి ఆరాధించినా వరాలను ఇచ్చే అభయప్రదాత వినాయకుడు.

## గరికకు ఎందుకు ప్రాధాన్యం

పూర్వ అనలాసురుడనే రాక్షసుడు తన రాక్షస ప్రవృత్తితో అందరినీ హింసించసాగాడు. అతడు అగ్నిస్వరూపుడు. తన కంటికి ఎదురుగా వచ్చిన దేనినైనా బూడిద చేయగల సమర్థుడు. అనలాసురుని బారి నుండి తప్పించుకునేందుకు మార్గాలన్నీ మూసుకుపోగా, దేవేంద్రుడు వినాయకుని శరణు కోరాడు.

తన తండ్రి పరమేశ్వరుడు గరళాన్ని మింగినట్లుగానే వినాయకుడు అనలాసురుణ్ణి మింగేసాడు.

అగ్నితత్వంగల అనలాసురుని మింగడం వల్ల వినాయకుని ఉదరంలో తాపం కలిగింది. ఎన్ని ఔషధాలు వాడినా తాపం తగ్గలేదు. చివరకు పరమేశ్వరుని సలహా మేరకు 21 గరికలను ఆయన శరీరం మీద కప్పడంతో ఆ తాపం తగ్గిందని ఒక కథ ప్రాచుర్యంలో ఉంది. అందువల్ల గణేవుని పూజాలో ఉపయోగించే పత్రిలో గరికకు అంత ప్రాధాన్యం.

తమిళనాడులో వాడవాడలో కనిపించే గణేశుని ఆలయాల్లో స్వామికి గరికను ప్రతిరోజూ సమర్పిస్తారు. గరిక నత్రిదోషాలను హరిస్తుంది. దూర్వాసూక్తంలో తెలిపిన విధంగా–

**"సహస్ర పరమాదేవి శతమూలా**
**శతాంకురా సర్వగుం హరతుమే**
**పాపం**
**దుర్వా దుస్వప్న నాశిని"**

శతమూలా శతాంకురా.. నేల మీద గరిక పాకి వేర్లు కిందకి దిగుతాయి. పైకి ఎత్తితే ప్రతి కణుపుకు వేర్లు కనిపిస్తాయి. ఇలా నేలబారుగా పాకిన గరిక ఎంతో శ్రేష్ఠమైంది. దీనితో గణపతిని పూజిస్తే వినాయకుడు వంశాభివృద్ధిని కలిగిస్తాడు. తీవ్రమైన పీడకలల పరిహారానికై స్నానం చేసి గరికను ముట్టుకుంటే చాలు ఆ పీడ హరించుకుపోతుందని పెద్దల ఉవాచ.



# 21 రకాల పత్రాలు-ఔషధ గుణాలు

విఘ్నాలను తొలగించేవాడు వినాయకుడు. వినాయక చవితిరోజున వినాయకునికి 'ఏకవింశతి పత్ర(21 ఆకుల) పూజ చాలా విశిష్టమైంది.

**1) బిల్వ పత్రం**

దీనిని మారేడు అని కూడా పిలుస్తారు. గణేశునికి అత్యంత ప్రీతికరం. బిల్వ వృక్షం లక్ష్మీ స్వరూపం. ఇది మధుమేహానికి దివ్య ఔషధం. మారేడు వేర్లతో చేసిన కషాయం టైఫాయిడ్ జ్వరానికి విరుగుడుగా పని చేస్తుంది.

**2) దూర్వాయుగ్మం(గరిక)**

గణపతికి ఇష్టమైన పత్రం గరిక. తులసి తరువాత అంత పవిత్రమైంది గరిక.

**3) బృహతీ పత్రం**


దీనిని వాకుడాకు, నేల మునగాకు అని కూడా పిలుస్తారు. గొంతు సమస్యలు, శారీరక నొప్పులు, కఫం, వాత దోషాలు తగ్గిస్తుంది.

**4) మాచీ పత్రం**

ఇది ఆయుర్వేద మూలిక. నేత్ర సంబంధ వ్యాధులను తగ్గిస్తుంది.

**5) ఉత్తరేణి**

దీని పుల్లలు యజ్ఞాలు, హోమాల్లో విరివిగా ఉపయోగిస్తారు. ఆ పొగను పీల్చడం వల్ల శ్వాస సంబంధ వ్యాధులు తగ్గిపోతాయి.



**6) చూత పత్రం**

చూత పత్రం అంటే మామిడాకు. చిగుళ్ల వాపు సమస్యలను నివారిస్తుంది. మామిడి తోరణం లేకుండా ఏ శుభ కార్యం ప్రారంభం కాదు.

**7) ఉమ్మెత్త**

దీనిని దత్తూర పత్రం అని పిలుస్తారు. కఫ, వాత దోషాలను తగ్గిస్తుంది.

**8) బదరీ పత్రం**

బదరీ పత్రం అంటే రేగు. బదరీ వృక్షం సాక్షాత్తు శ్రీమన్నారాయణుని స్వరూపం. అన్నం అరుగుదలకు, గాయాలకు రేగు ఆకులు మంచి ఔషధంలా పని చేస్తాయి.

**9) తులసి**

తులసి పరమ పవిత్రమైంది. విష్ణుమూర్తికి ఎంతో ప్రీతికరం. వాతావరణ కాలుష్యాన్ని తగ్గిస్తుంది. తులసి ఆకులు, వేర్లు, కొమ్మల్లో అనేక ఔషధ గుణాలున్నాయి. వినాయక చవితి రోజున మాత్రమే గణేశుని పూజలో తులసి దళాలను వినియోగించాలి.

**10) గన్నేరు**

గన్నేరును కరవీర పత్రం అని పిలుస్తారు. గన్నేరు చెట్ల నుంచి వచ్చే గాలి పీలిస్తే వివిధ రకాల రోగాలు నయమవుతాయి.

**11) అర్జున పత్రం**

దీనిని మద్ది అని కూడా పిలుస్తారు. ఇది తెలుపు, ఎరుపు రంగుల్లో లభిస్తుంది. కఫ, వాత, పైత్య దోషాలను తగ్గిస్తుంది.

**12) మరువం**

దీనిని చిన్న చిన్న కుండీల్లో సైతం పెంచవచ్చు. మంచి సువాసన గల పత్రం ఇది.

**13) శమీ పత్రం**

దీనిని జమ్మి అంటారు. జమ్మిచెట్టు బెరడు దగ్గు, అస్తమాకు ఔషధంలా పని చేస్తుంది.

**14) విష్ణుక్రాంత పత్రం**

విష్ణుక్రాంత పత్రం మేధస్సును పెంచుతుంది. తామర వ్యాధిని సైతం తగ్గిస్తుంది.

**15) వావిలాకు**

వావిలాకులు వేసి మరిగించిన నీటితో బాలింతలకు స్నానం చేయిస్తే బాలింత వాతరోగం, ఒంటినొప్పులు తగ్గుతాయి.

**16) జాజి పత్రం**

దీనికి కూడా అనేక ఔషధ గుణాలు ఉన్నాయి. చర్మరోగాలు, కామెర్లు, కండ్లకలక, కడుపులో నులిపురుగులను తగ్గించడంలో జాజి ఆకులను ఉపయోగిస్తారు.

**17) రావి ఆకులు**

రావి వృక్షాన్ని అశ్వత్థ వృక్షం అని పిలుస్తారు. రావి సాక్షాత్ శ్రీ మహావిష్ణు స్వరూపం. రావి భస్మాన్ని తేనెతో కలిపి తీసుకుంటే శ్వాసకోశ వ్యాధులు తగ్గుతాయి. రావి కొమ్మలను హోమాల్లో ఎక్కువగా వాడుతారు. చర్మ, ఉదర సంబంధమైన వ్యాధులను నివారిస్తుంది.

**18) దేవదారు పత్రం**

వనాల్లో పెరిగే వృక్షం ఇది. పార్వతీదేవికి ఎంతో ప్రీతికరం. హిమాలయ పర్వత ప్రాంతాల్లోనే దొరుకుతుంది. దేవదారు నూనె మెదడు, కంటి సంబంధ సమస్యలను తగ్గిస్తుంది. దేవదారు నూనె వేడినీళ్లలో వేసి స్నానం చేస్తే శ్వాసకోశ సమస్యలు నయం అవుతాయి.

**19) దానిమ్మ**

దానిమ్మ అంటే దాడిమీ పత్రం. దానిమ్మ రసాన్ని శరీరం మీద రాస్తే అలర్జీలు, కీటకాలు కుట్టడం వల్ల వచ్చే పొక్కులు, గాయాలు మానుతాయి. వాపు తగ్గిస్తుంది. అజీర్తి సమస్యలను సైతం తగ్గిస్తుంది.

**20) అర్క పత్రం**

అర్క పత్రం అంటే జిల్లేడు ఆకు. జిల్లేడు చెట్టు గణపతి స్వరూపం. జిల్లేడు ఆకులు, పూలు, వేర్లు, కొమ్మలు, పాలు మొదలైనవి ఔషధ గుణాలు కలిగి ఉన్నాయి. కానీ జిల్లేడుపాలు కళ్లల్లో పడితే కంటికి హాని కలుగుతుంది. జిల్లేడు రక్తశుద్ధిని కలిగిస్తుంది.

**21) గండకీ పత్రం**

దీనిని దేవ కాంచనం అని పిలుస్తారు. థైరాయిడ్ సమస్యకు ఔషధంలా పని చేస్తుంది గండకీ పత్రం. దగ్గు, జలుబులను నివారిస్తుంది.

# విశేష రూపుడు వినాయకుడు

"శుక్లాం బరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం.." అన్న ప్రార్థనతో హిందువుల శుభకార్యాలు ఆరంభం అవుతాయి. ఈ శ్లోకాన్ని చదవగానే కలిగే సందేహం ఏమిటంటే ఇందులో స్తుతిస్తున్నది శ్రీ గణపతినా? లేక శ్రీ మహావిష్ణువునా?

"విష్ణుం" అన్న పదం మరింతగా సందేహాన్ని పెంచుతుంది. హిందువులు ముక్కోటి దేవతలను ఆరాధిస్తారు. ఆ రూపాలన్నీ నిరాకారుడైన పరమాత్మవే! అంతర్యామివే! ప్రతి రూపానికి తనవైన ప్రత్యేకతలు, విశేషాలు, కార్యసిద్ధి ఉన్నాయని మన పురాణాల వల్ల తెలుస్తోంది. ఈ శ్లోకానికి ఈ విధంగా అర్థం చెప్పుకోవచ్చు.. "లోకానికి ఆధారమైన ఆకాశాన్ని తన అదుపులో ఉంచుకొన్నవాడు, చంద్ర కళలతో శుక్ల పక్ష, కృష్ణ పక్షాల మాదిరి ప్రజల సుఖ దుఃఖాలలో అండగా ఉండేవాడు. చతుర్భుజాలతో కాలాన్ని అధీనంలో ఉంచుకొన్నవాడు. ప్రసన్న వదనంతో ఉన్నవానిని అన్ని విఘ్నాలను తొలగించమని ప్రార్థిస్తున్నాను" ప్రతి దేవతామూర్తికి తనదైన రూపం ఉన్నది అని అనుకొన్నాం కదా! ఆదిపూజ్యుడు అయిన గణపతి రూప విశేషాలు ఏమిటి? అవి ఎలా ఏర్పడ్డాయి? ఈ వివరాలన్నీ గణేశ పురాణం, గణపతి అథర్వ శీర్షం, బ్రహ్మ పురాణం, బ్రహ్మాండ పురాణాలలో వివరించారు.



అసలు 'గజ' అన్న పదానికి విశేష విశ్లేషణ కనపడుతుంది. 'గ' అంటే గతి. 'జ' అంటే జన్మ. జన్మగతిని నిర్దేశించేవాడు గణపతి. ఏ నిరాకరుని నుండి ఉద్భవిస్తామో చివరికి ఆయనలోనే లీనమవుతాం.

## గణపతి జన్మ రహస్యం

గజాసురుడు అనే అసురుడు పరమేశ్వరుని తన తపస్సుతో మెప్పించాడు. నిరంతరం తన హృదయ కుహరంలో నివాసముండాలన్న కోరిక కోరారట. భోళాశంకరుడు అంగీకరించి రాక్షసుని హృదయంలో స్థిరపడ్డారట. కైలాసంలో పార్వతీదేవి మహేశ్వరుని గురించి చింతిస్తూ శ్రీ మహావిష్ణువును ఆశ్రయించినదట. భక్తుడైనా లోక కంటకుడైనందున రాక్షస సంహారానికి సకల దేవతలతో కలిసి శ్రీహరి, గజాసురుని మెప్పించారట. నందీశ్వరుడు వాడికొమ్ములతో రాక్షసుని హృదయాన్ని చీల్చి హృదయేశ్వరుని వెలుపలికి రప్పించారట. మరణానికి ముందు గజాసురుడు తన శిరస్సు త్రిలోక పూజ్యం కావాలని కోరాడు. నందివాహనుని రాకను తెలుసుకొన్న పార్వతీదేవి అలంకరించుకోవడానికి స్నానం చేయడానికి వెళుతూ నలుగు పెట్టుకొన్న పసుపుముద్దతో ఒక బాలుని రూపాన్ని చేసి ప్రాణం పోసి గుమ్మం దగ్గర కాపలా ఉంచింది. కైలాసంలోకి ప్రవేశించబోయిన కైలాసనాథుని అడ్డగించాడు బాలుడు. ఆగ్రహించిన రుద్రుడు అతని శిరస్సు ఖండించి లోపలికి వెళ్లాడు. అనంతర సమయంలో బాలుని ప్రస్తావన రావడంతో అమ్మవారి ఆవేదనను అర్థం చేసుకొన్న అర్ధనారీశ్వరుడు గజాసురుని శిరస్సును ఆ బాలుని దేహానికి అమర్చారు. వినాయకునిగా నామకరణం చేసి స్వంత కుమారునిగా స్వీకరించి శివగణాలకు అధిపతిగా నియమించారు. అలా గజముఖుడు గణపతిగా పిలవబడుతున్నాడు. ఈ గాథ మనందరికీ తెలిసిందే! కానీ కొన్ని గొప్ప ఆధ్యాత్మిక సందేశాలు కనపడతాయి. ఆ విషయాలు తెలుసుకొని ఆచరించుకోవలసి ఉన్నది. అమ్మవారు త్రిపుర శక్తులకు మూలం. కుండలినీ శక్తికి మూలాధారం. ఆమె నిరంతరం త్రిలోకేశ్వరుని ధ్యానంలో ఉంటుంది. ఆమె ఆరాధన సకల జీవులకు ముక్తిదాయకం. కాపలా పెట్టడం అన్నది దేవదేవి పట్ల భక్తునికి ఉండవలసిన భక్తికి నిదర్శనం. బాలుడు జీవం కోల్పోయాడు కానీ లోపలికి అనుమతించలేదు. సాధకునికి ఉండవలసిన ఏకాగ్రతకు, పరిపూర్ణ భక్తి విశ్వాసాలకు చిహ్నం. మరొక అంశం కూడా దాగి ఉన్నది. ఆదిదంపతులు ఏక స్వరూపులు. బాలుడు తనకు లభించిన పదవి వలన అహంకారంతో పరమేశ్వరుని గుర్తించలేదు. అహంకారం తొలిగితేనే పరిపూర్ణ భక్తి నెలకొంటుంది అంటారు పెద్దలు. అందుకే త్రినేత్రుడు బాలుని శిరస్సును ఖండించారు.

అహం తొలగిన వినాయకుడు గణాధిపత్యం కోసం సోదరునితో పోటీ పడినప్పుడు తల్లిదండ్రులను త్రిలోక పూజ్యులుగా గ్రహించి వారికి ప్రదక్షిణ చేశారు. గణాధిపత్యం అంటే సమస్త జీవుల మీద ఆధిపత్యం. అంటే అధికారం చెలాయించడం కాదు, వారి అందరి తత్వాలను రూపాలను తనవిగా చేసుకోవడం. అందుకనే తొలి పూజ గణాధిపతి అయిన గణపతికి చేయడం వలన సమస్త జీవుల అనుమతి, ఆశీర్వచనం పొందగలం. వినాయక పూజలో అనేక పత్రాలను ఉపయోగించడం కూడా ప్రకృతిలోని భూమి, నింగి, నీరు, నిప్పు, గాలిని గౌరవించడం కిందికి వస్తుంది.

## వినాయక రూప విశేషాలు

శిల్ప, చిత్రకళలో వినాయక రూపం ప్రత్యేకంగా దర్శన మిస్తుంది. క్రీ.శ.రెండవ శతాబ్దపు గణపతి విగ్రహాలకు నేటి విగ్రహాలకు చాలా మార్పులు కనపడతాయి. ఒక్క భారతదేశం లోనే కాదు.. చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్, బాలి, ఇండోనేషియా, నేపాల్, టిబెట్, జపాన్, శ్రీలంక దేశాలలో కూడా నేటికీ గణపతి ఆరాధన కనపడుతుంది. వినాయకునికి ఉన్న గజవదనుడు (గజముఖుడు), వక్రతుండుడు, ఏకదంతుడు, శూర్పకర్ణుడు, లంబోదరుడు, మోదకహస్తుడు, మూషిక వాహనుడు అన్ని నామాలన్నీ ఆయన రూప విశేషాలే!

## ఒక్కో నామానికి ఒక్కో ప్రత్యేకత

**గజవదనుడు:** గజాసురుని శిరస్సు ధరించడం వలన 'గజానను'నిగా ప్రసిద్ధి చెందారు పార్వతీనందనుడు. గజ వదన దర్శనం అత్యంత పుణ్యప్రదం. మనోభీష్టదాయకం.

ఉదయాన్నే గణపతి రూపాన్ని చూడటం వలన సమస్యలు తొలగిపోతాయని అంటారు. పురాణాలలో గజముఖం విశ్వ రహస్యాన్ని సూచిస్తుంది. అత్యంత శక్తివంతమైన శారీరక బలంతో గొప్ప మేధస్సుకు చిహ్నం. పెద్దదైన శిరస్సు మేధస్సుకు, చక్కని ఆలోచనలకు, వివేకానికి, విచక్షణకు సంకేతాలుగా పెద్దలు చెబుతారు. గజవదనుని పూజించడం వలన జ్ఞానం కలుగుతుంది అన్నది తరతరాల నమ్మకం. విద్యాభ్యాసానికి, అక్షరాభ్యాసానికి ముందు విద్యా వినాయకుని ప్రార్థించడం విధాయకం.

**వక్రతుండుడు:** వంపు తిరిగిన తొండం 'ఓంకారం' ప్రతిరూపం అని అభివర్ణిస్తారు. హిందువులకు ఓంకారం సర్వ శుభకరం. తొండం మనకు సహనాన్ని, ప్రశాంతతను నేర్పిస్తుందని అంటారు. ఆలయాలలో తొండం కుడి/ఎడమ వైపుకి తిరిగి ఉన్న వినాయక మూర్తిని చూస్తుంటాం. తొండం ఎడమ వైపుకి తిరిగి వుంటే 'వామ ముఖి గణేశుడు' అని పిలుస్తారు. అలాంటి గణపతి రూపాన్ని సేవించడం వలన చంద్ర శక్తిని అందిస్తుందని అంటారు. ఆ శక్తి మనకు ఓర్పు, విచక్షణ, సృజనాత్మకత అందిస్తుంది. చాలా అరుదుగా కుడి వైపు తిరిగిన తొండంతో వినాయక దర్శనం లభిస్తుంది. 'దక్షిణాముఖి లేదా సిద్ధి వినాయకుడు'గా దర్శనమిచ్చే స్వామి ఆరాధన మనలోకి సూర్యశక్తిని ప్రసరింపచేస్తుంది. అచంచల దైవభక్తి, ఇహ పర లోక సుఖాలను అంతిమంగా మోక్షాన్ని అనుగ్రహిస్తుంది అని పురాణాలు తెలియచేస్తున్నాయి. మోదక ప్రియ గణపతి ఇహలోక అంటే భౌతిక అవసరాలను శీఘ్రగతిన నెరవేరుస్తారని చెబుతారు.



**శూర్పకర్ణుడు:** ఈ నామానికి నిఘంటువులో పేర్కొన్న అర్థం 'ఏనుగు' అని. అంటే విశాలమైన వెడల్పాటి చెవులు కలిగినవాడు. పెద్ద చెవులతో సుందరంగా దర్శనమిచ్చే విఘ్ననాథుడు ఎంతటి చిన్న శబ్దాన్ని అయినా వినేవాడు అంటారు. దానికి అసలైన అర్థం ఎంత వింటే అంతటి జ్ఞానాన్ని సముపార్జించుకోవడంగా చెబుతారు. చక్కని శ్రోత ఎదుటివారి మాటల్లోని సారాంశాన్ని సంపూర్ణంగా గ్రహించగలరు. భక్తుల విన్నపాలను గ్రహించే శూర్పకర్ణుడు శ్రద్ధగా వినడంలో ఉన్న ఉపయోగాన్ని తెలియచేస్తారు.

**ఏకదంతుడు:** గమనిస్తే అన్ని విగ్రహాలలో గజాననుడు ఒక్క దంతంతోనే దర్శనమిస్తారు. కొన్ని చోట్ల దంతాన్ని ధరించి కనపడతారు. భగవాన్ శ్రీ వ్యాసమహర్షి అనర్గళంగా చెప్పే మహాభారతాన్ని ఆగకుండా రచించడానికి తగిన 'ఘంటం' తన దంతం అని నిర్ణయించుకున్నారట. సర్వ లోకాలను తగిన సందేశాన్ని అందించే కావ్య రచన చేసి ఏకదంతుడు త్యాగానికి నిర్వచనంగా నిలిచారు. నమ్మి కొలిచినవారికి కొంగు బంగారం. అంతేకాదు.. పరోపకారం చేయడం మానవ ధర్మం అన్న సందేశాన్ని మనకి తెలియచేస్తారు.

**చిన్న నోరు:** మాట అదుపులో ఉంటే జీవితం సంతోషంగా సుఖమయం వివాదరహితంగా సాగుతుంది. ఈ సందేశాన్ని హేరంబుడు తన చిన్న నోటి ద్వారా తెలుపుతున్నారు.

**చిన్న కళ్లు:** ఏనుగును గమనిస్తే శరీరానికి ఏమాత్రం సరిపోని కనులు. కానీ ఎంతో సూక్ష్మ దృష్టి కలిగినవి. గజాననుడు తన చిన్ని కళ్ల ద్వారా ప్రతి వస్తువును, విషయాన్నీ సూక్ష్మ దృష్టితో పరిశీలనాత్మకంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలి అన్న సంకేతం అందిస్తారు.

**చతుర్భుజుడు:** వినాయకుడు కొన్ని చోట్ల రెండు చేతులతో, మరికొన్ని చోట్ల నాలుగు చేతులతో దంతం, అంకుశం అభయ హస్తాలతో దర్శనమిస్తారు. దంతం త్యాగానికి, పాశం రాగానికి (జీవిత ప్రేమానురాగాలు), అంకుశం కోపానికి సంకేతాలు. అహంకారం ప్రబలితే మనలో రాగద్వేషాలు ప్రజ్వరిల్లుతాయి. చతుర్భుజ వినాయకుడు వీటిని తన అదుపులో ఉంచుకొన్నారు.

**నాగాభరణుడు:** వినాయకుడు తన పొట్ట చుట్టూ నాగులను ధరించి ఉంటాడు. పాము మంచి-చెడులకు చిహ్నం అని అంటారు. కోరికలకు ప్రతీక అని కూడా అంటారు. అలాంటి కర్మఫలం వలన కలిగే జన్మ జన్మల చనరకం నుండి విముక్తి కలిగించేవాడు లయకారుని కుమారుడు.

**లంబోదరుడు:** సృష్టి సూక్ష్మాండ బ్రహ్మాండాలుగా ఉంటుంది అంటారు పెద్దలు. ఈ రెండు కూడా ఒకదానికి ఒకటి భిన్నమైనవి. విశేష రూపుడైన వినాయకుని దేహం ఈ రెండింటికీ ప్రతీక. శిరస్సు బ్రహ్మాండాన్ని సూచిస్తే శరీరం సూక్ష్మాండాన్ని సూచిస్తాయి. పెద్దదైన ఉదరం సమస్త లోకాలు నాలోనే ఇమిడి ఉన్నాయన్నది లంబోదరుని సందేశం. లోక పూజ్యుడైన వినాయక నామస్మరణం ముక్తిదాయకం.

**మూషిక వాహనుడు:** భారీ శరీరుడైన గణపతి వాహనం 'అనుంజుడు' అనే మూషికం. ఎలుక అహంకారానికి నిదర్శనం. చొరబడితే ప్రతి ఒక్కదానిని కొరికి నాశనం చేస్తుంది. అహంకారం కూడా మనిషిని పతనం వైపుకి మళ్లిస్తుంది. అలాంటి ఎలుకను తన వామనంగా చేసుకొన్నారు. భక్తుల అహంకారాన్ని తొలగించి సక్రమ మార్గ నిర్దేశం అందిస్తారు. ఇక్కడ మరో విషయం గురించి కూడా ప్రస్తావించాలి. గణేశ పురాణంలో గణపతి నాలుగు ముఖ్య అవతారాల ప్రస్థావన కనిపిస్తుంది. ఆ నాలుగు అవతారాలు వేరు వేరు వాహనాలు కలిగి ఉండటం ప్రత్యేకం. 'మహోటకా' లేక 'వక్రతుండ' అవతార వాహనం సింహం. మయూరేశ్వర వాహనం నెమలి. 'ధూమ్రకేతు' అవతార వాహనం అశ్వం. విఘ్నరాజ అవతార వాహనం 'శేషువు'. ఇవన్నీ కూడా మనకు గణాధ్యక్షుడు సర్వదేవతా స్వరూపం అన్న పరమ సత్యాన్ని తెలియచేస్తున్నాయి. గణపతి రూపం విశేషాలు తెలుసుకుంటే యాంత్రికంగా గణపతి పూజ చేయడం కాదు.. మనం మన జీవితాలలో నేర్చుకోవలసింది ఏమిటి? అన్న స్పష్టత కలుగుతుంది. అదే మన పెద్దలు మన పర్వదినాలలో అంతర్లీనంగా నిక్షిప్తపరచినది. ఇంతటి విశేష రూప స్వరూపుడైన గజాననుని సేవించడం అంటే మనం మన అహంకార, స్వార్థ, అజ్ఞాన, అసూయ, ద్వేష ప్రవృత్తులను వదిలించుకోవడానికి చేసే ప్రయత్నం అన్న సత్యాన్ని గ్రహించాలి. మన గురించి, లోక హితం గురించి ఆలోచించాలి. సకల ప్రాణికోటికి శుభం కలగాలి అన్న విస్తృత దృక్పథం ఏర్పరచుకోవాలి.

– ఇలపావులూరి వెంకటేశ్వర్లు

# వినాయకుడిని ఎందుకు 'నిమజ్జనం' చేస్తారు?

దేశ వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతాయి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలు, మహారాష్ట్రలో వినాయక చవితి వేడుకలు యువత, పిల్లల హడావుడి చెప్పనక్కర్లేదు. తొమ్మిది రోజులు జరిగే గణేశ్ నవరాత్రోత్సవాలు ఒక ఎత్తయితే నిమజ్జనోత్సవం మరో ఎత్తు. ఇలా వినాయకుని ప్రతిమలను నిమజ్జనం చేయడం వెనుక అనేక కారణాలు ఉన్నాయి.



వినాయక చవితి వర్షాకాలంలో వస్తుంది. వర్షాకాలం ప్రారంభానికి ముందే చెరువుల నుంచి మట్టి సేకరించి, ఆ



మట్టితో విగ్రహాలు చేసి వాటిని పూజించిన తర్వాత తిరిగి చెరువులలో, నదులలో ప్రవహించే నీటిలో నిమజ్జనం చేస్తారు.

## మట్టి తీస్తే...

చెరువులలో విగ్రహాల కోసం మట్టిని తీయడం వల్ల చెరువుల్లో లోతు పెరుగుతుంది. ఆ తర్వాత ఆయుర్వేద గుణాలున్న పత్రితో కలిపి విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల నీరు సులువుగా పారే అవకాశం ఉంటుంది. అదే సమయంలో అందులో ఆయుర్వేద గుణాలు కూడా కలుస్తాయి.

## ఆరోగ్య సమస్యలు రాకుండా..

ఇలాంటి నీటిని తాగడం వల్ల ఆరోగ్య సమస్యలు రావని చాలా మంది నమ్మకం. ఎందుకంటే విగ్రహాలను తయారు చేసేందుకు ఉపయోగించిన మట్టి, పత్రి, గరిక, ఇతర వస్తువుల వల్ల నీటిలో ఉండే క్రిమికీటకాలన్నీ చనిపోతాయి. దీని వల్ల నీరు శుద్ధి అవుతుంది.

## పౌరాణిక కథ

వినాయక ప్రతిమలను నిమజ్జనం చేయడం వెనుక పౌరాణిక కారణాలు కూడా ఉన్నాయి. పురాణాల ప్రకారం వినాయకుడు కైలాసం నుండి భూలోకానికి వచ్చి పది రోజులు ఉండి, తిరిగి కైలాసానికి వెళ్లిపోతాడు. భూలోకానికి వచ్చిన వినాయకుడు పది రోజుల పాటు కైలాసానికి దూరంగా ఉంటాడని, పది రోజులు పూజలందుకుని, తిరిగి కైలాసానికి రమ్మని పార్వతీదేవి పంపినట్లు పెద్దలు చెప్పుంటారు.



# వినాయకుడికి ఇష్టమైన కుడుములు



## కుడుములు

**కావాల్సిన పదార్థాలు:**

బియ్యపునూక - ఒక గ్లాసు
సెనగపప్పు - సుమారు 4,5 స్పూన్లు
నెయ్యి - 1/4 కప్పు
ఉప్పు - తగినంత

**తయారు చేసే విధానం**

ముందుగా సెనగపప్పును అరగంట నీటిలో నాన బెట్టుకోవాలి. బియ్యపు నూకను స్టౌ మీద దళసరి గిన్నె పెట్టి రెండున్నర గ్లాసుల నీటిని పోసి బాగా మరిగాక నానిన సెనగపప్పు వేయాలి. రెండు మూడు నిమిషాలు ఉడకనిచ్చి మెల్లగా కలుపుతూ బియ్యపు నూకను వేయాలి. కొంచెం దగ్గరికి అయిన తరువాత నెయ్యి వేసి బాగా కలిపి తగినంత ఉప్పు వేసి మరోసారి కలియబెట్టి మూత పెట్టాలి. రెండు మూడు నిమిషాల తరువాత స్టౌ ఆఫ్ చేసి ఉడికిన ముద్దను గిన్నెలోకి తీసి కుక్కర్‌లో పెట్టుకోవాలి. రెండు మూడు విజిల్స్ రాగానే ఆపేసి బైటికి తీసి చేతికి నెయ్యి రాసుకుని ఉండలుగా చేసుకోవాలి. ఇష్టమైతే జీలకర్ర వేసుకోవచ్చు.

## కజ్జికాయలు

**కావాల్సిన పదార్థాలు**

బియ్యపు పిండి-1 గ్లాసు
కొబ్బరికోరు - 2 కప్పులు
తరిగిన బెల్లం - 1 లేదా 2 కప్పులు
ఏలకుల పొడి - 1 స్పూను
నెయ్యి - కొద్దిగా
ఉప్పు - చిటికెడు

**తయారుచేయు విధానం:**

ముందుగా బాణలిలో 2 గ్లాసుల నీరు పోసి స్టౌ మీద మరిగించాలి. నీటిలో చిటికెడు ఉప్పు వేసి బియ్యపు పిండిని వేసి ఉండలు కట్టకుండా కలుపుకోవాలి. కొంచెం నెయ్యి వేయాలి. దగ్గరికి అయ్యాక స్టౌ ఆపేసి మూత పెట్టాలి. మరోపక్క బాణలిలో కప్పు నీరు పోసి బెల్లం తరుగు వేసి కరిగాక కొబ్బరి తురుము వేసి ముద్ద అయ్యే వరకు కలిపి ఏలకుల పొడి వేసుకోవాలి. చల్లారాక పిండిని



దొండకాయ ఆకారంలో ఒత్తుకుని మధ్యలో కొబ్బరి బెల్లం కలిపిన ముద్దను చిన్న ఉండగా చేసి పెట్టి తిరిగి పొడుగ్గా చేసుకోవాలి. అన్ని అదే పద్ధతిలో చేసుకుని ఇడ్లీ రేకులపై పెట్టి ఉడికించుకోవాలి.

## మోదకాలు(మోదక్)

**కావాల్సిన పదార్థాలు**

బియ్యం పిండి - 1 కప్పు
బెల్లం తురుము, నెయ్యి - 2 స్పూన్లు
ఏలకుల పొడి - 1 స్పూను

**తయారు చేసే విధానం**

స్టౌ వెలిగించి 1 కప్పు నీరు పోసి మరిగాక అందులో 1 కప్పు బియ్యం పిండిని వేసి చిటికెడు ఉప్పు వేసి, నెయ్యి కూడా వేసి కలిపి మూత పెట్టాలి. కొంచెం వేడిగా ఉండగానే పిండిని గిన్నెలోకి తీసుకుని తడి చేసుకుంటూ మెత్తగా కలిపి చిన్న ఉండలుగా చేసి గుండ్రంగా ఒత్తుకోవాలి. స్టౌ మీద బాణలి పెట్టి 4 కప్పుల బెల్లం, కొబ్బరి తురుము వేసి, కొద్దిగా నెయ్యి, ఏలకుల పొడి వేసి బాగా కలిపి మోదకాలు వచ్చే షేప్‌లో ఒత్తుకోవాలి.





## పాల ఉండ్రాళ్లు

**కావాల్సిన పదార్థాలు**

పాలు - అరలీటరు
ఏలకుల పొడి - 1 స్పూన్
బెల్లం తురుము - ఒకటిన్నర కప్పు
బియ్యం పిండి - 1 కప్పు

**తయారు చేసే విధానం:**

స్టౌ మీద బాణలి పెట్టి అందులో నీరు పోసి బాగా మరుగుతున్నప్పుడు బియ్యం పిండి వేసి బాగా కలిపి మూత పెట్టాలి. స్టౌ ఆర్పేసి, పిండి చల్లారిన తరువాత పిండిని మెత్తగా, మృదువుగా చేయాలి. చేతిని తడి చేసుకుని పిండిని చిన్న ఉండలుగా చేసుకోవాలి. గిన్నెలో పాలు పోసి బాగా మరిగిన తరువాత బెల్లం వేసి ఏలకుల పొడి వేసి స్టౌ ఆఫ్ చేసి తయారుగా ఉంచుకున్న బియ్యం పిండి ఉండలను పాలు చల్లారాక అందులో వేసి కలిపి మూతపెట్టాలి. పాలల్లో ఉండ్రాళ్లు రెడీ!

## పప్పు ఉండ్రాళ్లు

**కావాల్సిన పదార్థాలు**

పెసరపప్పు - ఒక కప్పు (వేయించినది)
బెల్లం - ఒక కప్పు
ఏలకుల పొడి - ఒక స్పూన్
బియ్యం పిండి - అర కప్పు
నెయ్యి - రెండు స్పూన్లు

**తయారుచేసే విధానం:**



స్టౌ వెలిగించి బాణలిలో ఇక కప్పు నీరు పోసి, అందులో రెండు స్పూన్ల నెయ్యి వేసి, కొద్దికొద్దిగా బియ్యం పిండి వేసి బాగా కలిపి మూతపెట్టి ఉంచాలి. పిండి చల్లారాక చిన్న ఉండలు, బిళ్లలుగా చేసుకోవాలి. స్టౌ మీద దళసరి గిన్నె పెట్టి కప్పు నీరు పోసి పెసరపప్పు వేసి ఉడికించాలి. మెత్తబడిన పప్పులో బెల్లం తురుమువేసి అందులో ఏలకుల పొడి వేసి ఈ మిశ్రమం చల్లారాక తయారు చేసుకున్న ఉండలను పప్పులో వేయాలి.

**– రాజశేఖరి శాంతిశ్రీ,** నాగ్‌పూర్

## తాలికల పాయసం

**కావాల్సిన పదార్థాలు**

గోధుమ పిండి - ఒక కప్పు
బియ్యం పిండి - రెండు కప్పులు
బెల్లం - రెండు కప్పులు
నెయ్యి - అరకప్పు
ఏలకులు - ఒక స్పూన్
గసగసాలు - ఒక స్పూన్
పావుకప్పు చొప్పున కాజు, చిరంజి, కిస్‌మిస్

**తయారుచేసే విధానం**

ముందుగా గోధుమ పిండిని కాస్త మృదువుగా చపాతి పిండిలా కలుపుకోవాలి. ఒక పెద్ద పళ్లెంలో బియ్యం పిండి చల్లి సిద్ధంగా వుంచుకోవాలి.

గోధుమ పిండిని కొద్ది కొద్దిగా తీసుకుని రెండు అరచేతుల మధ్య పిండిని పెట్టి తాల్చాలి. సన్నగా లేదా కాస్త మందంగా చేసుకోవచ్చు. అలా చేసిన తాలికలను పళ్లెంలోని బియ్యం పిండిపై వేస్తుండాలి. వేసేటప్పుడు అతుక్కోకుండా వేయాలి. అలా పళ్లెం నిండా అయ్యాక మళ్లీ కొంచెం బియ్యం పిండి తీసుకుని వాటిపై చల్లాలి. మరోసారి తాలికలను చేసి వేయాలి. అలా గోధుమ పిండిని పూర్తిగా చేసుకోవాలి. కొన్ని గుండ్రంగా చేసుకున్నా చూడటానికి బాగుంటాయి. పొయ్యి మీద మందపాటి పెద్ద సైజు గిన్నెను పెట్టి నాలుగు లేదా ఐదు కప్పులు నీరు పోసి కాస్త మరుగుతుండగా ఆరబెట్టిన తాలికలను వేసి ఉడకనివ్వాలి. మరో వైపు బెల్లంలో కొంచె నీరు పోసి పాకంలా చేసి పక్కన పెట్టుకోవాలి. తాలికలు కొంచెం తీసుకుని ఒకదాన్ని చేత్తో నలిపి చూసుకోవాలి. మధ్యకు విరిగితే ఉడికినట్లు.



ఇప్పుడు బెల్లంపాకం పోస్తూ మందపాటి గరిటెతో కలుపుతుండాలి. పలుచగా అనిపిస్తే తాలికలు ఆరబెట్టిన బియ్యం పిండిని కొద్దిగా కొద్దిగా పోస్తూ కాస్త గట్టిపడగానే ఆపేయాలి. కొంచెం నెయ్యి వేసి స్టౌవ్‌ను సిమ్‌లో పెట్టాలి. మిగతా నెయ్యిలో కాజు, చిరంజి, కిస్‌మిస్‌లను వేసి దోరగా వేయించి నెయ్యితో పాటే పాయసంపై వేయాలి. అలాగే ఏలకుల పొడి, గసగసాలు దోరగా వేయించి పైన వేయాలి. తాలికల పాయసం సిద్ధం.

## ఆగస్టు 24, 2025 నుండి ఆగస్టు 30, 2025 వరకు

# వారఫలం




శ్రీమతి ములుగు శివజ్యోతి, ప్రముఖ జ్యోతిష్యురాలు

నారాయణ నాయక్ కాంప్లెక్స్, 2వ అంతస్తు,
గాంధీ జ్ఞానమందిర్ వెనుక, కోఠి, హైదరాబాద్-1
ఫోన్ : 98494 53449, 9440927795


### మేషం

ఈ వారం ఎంతగానో శ్రమించి ఒకానొక ప్రాజెక్టుని సకాలంలో సమయానికి క్లయింట్ కి అందజేస్తారు మంచి పేరుని సంపాదిస్తారు. లీజు లైసెన్సులు లభిస్తాయి. గవర్నమెంట్ ఉత్తర్వులకు సంబంధించి మీరు తీసుకునే నిర్ణయాలు మేలు కలగజేస్తాయి. నూతన కాంట్రాక్టను అందుకోగలుగుతారు. లక్ష్మీ తామరవత్తులతో అష్టమూలిక తైలంతో దీపారాధన చేయండి.

### వృషభం

ఈ వారం నూతన స్వగృహం లేదా ప్లాట్లు కొనుగోలు చేస్తారు. మానసిక సంతోషాన్ని ధైర్యాన్ని కలిగి ఉంటారు. సంతాన సంబంధమై మంచి విషయాలను తెలుసుకుంటారు. శుభవార్త వింటారు విదేశీ ద్రవ్యము చేతికి అందుతుంది. అరటి నార వత్తులతో అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. నూతన పెట్టుబడులకు సంబంధించిన ఆలోచనలు ముడి బడతాయి.

### మిథునం

ఈ వారం ఎంత ప్రయత్నం చేసినప్పటికీ కొన్ని పనులు మాత్రం ముందుకు జరగక పోవటం నిస్సహానానికి కారణం అవుతుంది. కార్యక్రమాలలో పురోగతి సాధించడం కోసం ఆయన వాళ్ళ సహాయ సహకారాలు స్నేహితుల సహాయాన్ని కోరుతారు. వాళ్ల ద్వారా కొన్ని ప్రయోజనాలని దక్కించుకో గలుగుతారు. ప్రతిరోజు దేవి దేవతలకు ప్రథమ తాంబూలాన్ని సమర్పించండి.

### కర్కాటకం

ఈ వారం మీ స్థాయి పరపతి పెంచుకోవడానికి చేసే ప్రయత్నాలు కలిసొస్తాయి. మీతో సన్నిహితంగా ఉండే వారితో అప్రమత్తంగా ఉండండి. నక్క వినయాలు ప్రదర్శిస్తారు. ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త పాటించడం మంచిది. తల్లిదండ్రులు కుటుంబ సభ్యుల పేరు మీద స్థిరాస్తులను కొనుగోలు చేస్తారు.

### సింహం

ఈ వారం మీరు ఎంతగానో నమ్మిన వ్యక్తి ఇష్టపడే వ్యక్తిని ఒక మంచి స్థితిలో చూడాలని మీరు చేసే ప్రయత్నాలు అనుకూలిస్తాయి. సిఫార్సులు రికమండేషన్ ప్రభావం చూపిస్తాయి. రాజకీయాల్లో ప్రముఖులతో పరిచయాలు పెంచు కోగలుగుతారు. ఓం నమో నారాయణ ఒత్తులతో అష్టమూలికా తైలంతో నిత్య దీపారాధన చేయండి.

### కన్య

ఈ వారం ఇంట్లో కొంతమంది ఆరోగ్యం బాలేక వాళ్లకి సపర్యలు చేసే విధంగా పరిస్థితుల గోచరిస్తున్నాయి.కుటుంబ వ్యవహారాలలో ఇతరుల జోక్యం మీరు సహించరు. తీవ్రంగా ఖండిస్తారు.సొంత ఉపాధిలో ఉన్నవారికి అనుకూలంగా ఉంటుంది. శ్రీ లక్ష్మీ చందనంతో సుబ్రమణ్య స్వామి వారికి అభిషేకం జరిపించండి.రుణాలు తీర్చే దిశలో ఆలోచనలు ఉంటాయి.

### తుల

ఈ వారం విహారయాత్రలు దైవదర్శనాలు చేసుకోగలరు. జలాశయాలకు మాత్రం దూరంగా ఉండండి. ఇన్ఫోర్ట్స్, ఎక్స్పోర్ట్స్ వ్యాపారాలు చేసేవారికి కొంతకాలం ప్రభుత్వ తరపు నుంచి సమస్యలు ఎదురవుతాయి. అష్టమూలికా తైలంతో లక్ష్మి తామర వత్తులతో దీపారాధన చేయండి. లీజులు లైసెన్సులు టెండర్ల కోసం చేసే ప్రయత్నాలు పెండింగ్లో ఉండిపోతాయి. నేత్ర సంబంధమైన వ్యాధులు ఏర్పడవచ్చు. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు అవసరం.

### వృశ్చికం

ఈ వారం నూతన ఉద్యోగ ప్రయత్నాలు కలిసి వస్తాయి. డెవలప్మెంట్లో ఉన్నవారికి కాలం అనుకూలంగా ఉంటుంది. కొన్ని పనుల నిమిత్తం ఇంటికి దూరంగా ఉండి పనులు విజయవంతంగా పూర్తి చేసుకోగలుగుతారు. పూజలలో ఆరావళి కుంకుమను ఉపయోగించండి. కొత్త ఆలోచనలు స్వయంకృతాపరాధాలు చోటు చేసుకోకుండా జాగ్రత్త వహించండి.

### ధనస్సు

ఈ వారం ఓర్పు సహనం అధికంగా కలిగి ఉంటారు. విందు, వినోదాలలో పాల్గొంటారు. శ్రమకు తగిన ప్రతిఫలాన్ని అందుకుంటారు. కుక్కలకి చపాతీలు తినిపించండి. నిపుణుల సలహాలు పాటించి లాభపడతారు. సంవృద్ధికరమైన ఆర్థిక వనరులు సంతోషానికి కారణం అవుతాయి. సన్నిహితుల నుంచి శుభవార్తలు అందుకుంటారు. మానసిక ప్రశాంతత పొందుతారు. పూజలలో ఆరావళి కుంకుమను ఉపయోగించండి.

### మకరం

ఈ వారం మీ మీద అసూయా ద్వేషం కలిగిన వారు అన్యాంతః తొందరలో భాద పడే రోజులు వస్తాయి. మీరు పొంగిపోవద్దు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుంటుంది. అష్టమూలికా తైలంతో నవగ్రహ వత్తులతో నవగ్రహాల దగ్గర దీపారాధన చేయండి. కుటుంబ సభ్యులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. బదిలీ యత్నాలను ముమ్మరం చేస్తారు విలాసవంతమైన జీవితాన్ని గడపడానికి గాను ఉవ్విళ్లూరుతారు.


### కుంభం


ఈ వారం వ్యాపారపరంగా స్వల్పమైన అభివృద్ధిని సాధించగలుగుతారు. నానారకాల అరిష్టాలు, శత్రు బాధలు, బాధలు నశించడానికి త్రిశూల్ ఉపయోగించండి. ఉచిత సలహాలు ఇచ్చేవారు అధికంగా ఉంటారు. కొత్త కార్యక్రమాలు ప్రారంభించి సకాలంలో పూర్తి చేస్తారు. సంఘంలో ఆదరణ పొందుతారు. ఇంటా బయటా ప్రోత్సాహకరంగా వుంటుంది. వస్తు, వస్త్రాలభాలు.


### మీనం

ఈ వారం జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలు సమస్య పోతాయి. కొత్త జీవితాన్ని ప్రారంభించగలుగుతారు. విదేశాలలో ఉన్నవారికి కాలం అనుకూలంగా ఉంటుంది. మీ ఇష్ట దేవుళ్లకు మహాతీర్థం పొడితో అభిషేకం చేయడండి. ఆదాయ మార్గాలు పెరుగుతాయి. సొంత ఊరు నుంచి కొద్దిపాటి ప్రయోజనాలను అందుకోగలుగుతారు. కళా సాహిత్యకారులకు కాలం అవకాశాలను అందుకోగలుగుతారు.

# చవితి గర్టూన్స


నన్ను నిమజ్జనం చేయడం కాదు! నీలోని, నీ ఇంట్లోని
చెడుని, దరిద్రాన్ని ఆ చెఱువులో తొక్కేయడం అన్నమాట!!


'ట్రంపు' అనే వాడు అబద్ధాలు, సుంకాలతో ప్రజలపై
విరుచుకు పడుతున్నాడు.. ఏం చేద్దాం స్వామీ..?!


అందరూ AI గణేషుని రీల్స్ చూస్తూ తన్మయత్వం
చెందుతున్నారు.. మనం కాస్త నిదానంగా వెళ్దాం అనిండ్రా!!



SUN
INTERNATIONAL INSTITUTE OF TOURISM & MANAGEMENT
20 YEARS OF EXCELLENCE
Courses Offered:
BHM
Bachelor of Hotel Management
B.COM
Computer Applications
BBA
Bachelor of Business Administration Business Analytics
BBA
Bachelor of Business Administration Travel & Tourism
BBA
Bachelor of Business Administration
B.SC
Food & Nutrition
MBA
Master of Business Administration
MS
Hospitality Management
HAPPY Ganesh CHATURTHI
"A new sunrise, a new start, let's take the blessing of the diving Lord Ganesh and start our day."
For Admissions Call: +91 85757 95757 | Visit: www.sun.edu.in
VISAKHAPATNAM
DWARAKANAGAR - SAGAR NAGAR
HYDERABAD
RAM NAGAR - MIYAPUR - SERILINGAMPALLY



వినాయక చవితి శుభాకాంక్షలు
సరికొత్త, సంపూర్ణ శ్రేణితో
సకుటుంబ వస్త్రాలయం
CMR
THE ONE STOP SHOP
CMR
రాయల్
వెడ్డింగ్
కలెక్షన్స్
కంచి, ధర్మవరం, పోచంపల్లి,
ఉప్పాడ, బెనారస్ ఇంకా మరెన్నో
వివాహ బంధాల
కమనీయ
వస్త్ర ప్రపంచం
CMR ©
SHOPPING MALL
The joy of life
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా
• చీరలు • చుడీదార్స్ • గాగ్రాస్ • ఉమెన్స్ వేర్ • మెన్స్‌వేర్ • కిడ్స్ రెడీమేడ్స్ • కాస్మెటిక్స్ • ఫుట్‌వేర్
FOLLOW US ON /cmrshoppingmallindia /cmrshoppingmall